నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**నవతెలంగాణ-గీసుగొండ**



పశువులకు ఆరు నెలలకో సారి గాలికుంటువ్యాధి నివా రణ టీకాలు వేయించాలని జేడీ డాక్టర్ బాలకృష్ణ తెలి పారు. శు క్రవారం మండ లంలోని ఊకల్ గ్రామంలోని పశు వైద్య కేంద్రంలో గాలి కుంటు నివా రణకు టీకాలు వేశారు. ఈ సంద ర్భంగా జేడి డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి అరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయ నున్నట్టు తెలిపారు. కార్య క్రమంలో ఎంపీటీసీ బేతినేని వీరారావు, డాక్టర్ శ్రీనివాస్,సిబ్బంది టీ రజిత, సురేష్, రమేష్, చందు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నవతెలంగాణ-నెక్కొండ**



మండలంలోని వెంకటా పురం గ్రామంలో శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పెషల్ డెవల ప్మెంట్ ఫండ్ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి ప్రారం భించారు. కార్య క్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, వెంకటాపురం మాజీ సర్పంచ్ వంగల బాబు, సుంకర వాసుదేవ్, సురేష్, నరేందర్, వీరన్న, ప్రశాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎంపీ 'పసునూరి'

**బీఆర్ఎస్ అధిష్టానానికి దయాకర్ గట్టి షాక్**

**అనూహ్య మలుపుతో 'గులాబీ'లో కలకలం..**

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

**బీఆర్ఎస్ పార్టీకి చెందిన వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ నేతలు ఖంగుతిన్నారు. మొన్నటి వరకు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ బీజేపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకొని ఢిల్లీకి వెళ్లిన నేపథ్యంలో అనూహ్యంగా ఎంపీ దయాకర్ నేరుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావుతో కలిసి నేరుగా సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేతలు ఈ అనూహ్య పరిణామానికి షాక్ తిన్నారు.**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ వ్యవహారం మరువకముందే తాజాగా వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరడం ఆ పార్టీకి అంతుపట్టని వ్యవహారంగా మారింది. శుక్రవారం ఎంపీ దయాకర్ సచి వాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ పార్లమెంటు టికెట్‌ను బీఆర్ఎస్ పార్టీ కడియం కావ్యకు ఇచ్చిన నేపథ్యంలో ఎంపీ దయాకర్ సీఎంను కలవడం చర్చనీయాంశమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ, మాజీ మేయర్ గుండా ప్రకాశ్ రావులతో కలిసి సీఎంను దయాకర్ కలిశారు. ఈ వ్యవహారం బీఆర్ ఎస్ అధిష్టానానికి మింగుడు పడని వ్యవహారంగా మారింది. పార్టీకి విధే యుడు, ఎమ్మెల్సీ కవితకు విధే యుడిగా గుర్తించి 'పసునూరి'కి రెండు సార్లు ఆ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎంపీ దయాకర్ కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్ అధిష్టానానికి గట్టి షాక్‌నిచ్చారు.



**అనూహ్య పరిణామాలతో గులాబీలో గుబులు**

ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ నుంచి వరస వలసలు పెరుగుతుండడంతో ఆ పార్టీలో గుబులు రేకెత్తుతున్నది. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరుతారని ఊహించని పార్టీ అధిష్టానం ఖంగుతింది. నాడు డిప్యూటీ సీఎం డాక్టర్ టి. రాజయ్యను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి వరంగల్ ఎంపీ కడియం శ్రీహరిని అనూ హ్యంగా డిప్యూటీ సీఎంగా చేసిన అనంతరం ఎంపీ పదవికి 'కడియం' రాజీనామా చేశారు. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పసునూరి దయాకర్‌ను బరిలోకి దించగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం జరిగిన మరో పార్లమెంటు ఎన్నికల్లోనూ 'పసునూరి' గెలిచారు. రెండు సార్లు 'పసునూరి'కి బీర్ఎస్ నాయకత్వం అవకాశం ఇచ్చినా, తాజాగా ఆయన స్థానంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె డాక్టర్ కడియం కావ్యకు పార్టీ టికెట్ ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన నేరుగా నిర్ణయం తీసుకొని కాంగ్రెస్‌లో చేరారు. ఈ హఠాత్ పరిణా మానికి బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్ షాక్ తిన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నాయకత్వం ఊహించని ఈ ట్విస్ట్‌కు పార్టీ శ్రేణుల్లో కలకలం రేకెత్తిస్తోంది.

**ఎంపీ అభ్యర్థిత్వంపై అసంతృప్తి**

వరంగల్ పార్లమెంటు నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్య ర్థిగా కడియం కావ్యను ప్రకటించడం పట్ల ఆ పార్టీలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్టు స్పష్టమ వుతుంది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను పిలుచుకొని ఆయన సమక్షంలోనే వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించిన అనంతరం 'అరూరి' పార్టీ నిర్ణయమే తన నిర్ణయమని చెప్పి అనంతరం యూ టర్న్ తీసుకొని బీజేపీలో చేరడానికి న్యూఢిల్లీకి వెళ్లిన విషయం విదితమే. ఈ వ్యవహారం మరువకముందే బీఆర్ ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం. ఇదిలావుంటే రాష్ట్రంలో మాదిగ సామాజికవర్గం జనాభా అధికంగా వుండగా, వరంగల్ పార్ల మెంటు నియోజకవర్గంలో మాదిగలను ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ అవమానించారని దయాకర్ వ్యాఖ్యానించడం గమనార్హం. బీఆర్ఎస్ అభ్యర్థి విషయంలో తీవ్ర అసంతృప్తి నేపథ్యంలో వరుసగా నేతలు ఇతర పార్టీలో చేరుతుండడం గమనార్హం.

# ఎంపీడీవో సుమనవాణికి ఆత్మీయ వీడ్కోలు

**నవతెలంగాణ-ఖానాపురం**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తించి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయిన ఎంపీడీవో సుమనవాణికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. సమావేశంలో మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు పలువురు గత జ్ఞాపకాలు నెరవేసుకున్నారు. అనంతరం ఎంపీడీవో సుమనవాణి మాట్లాడుతూ... సుమారు తొమ్మిందేళ్లు పర్యవేక్షకులుగా, ఎంపీడీవోగా విధులు నిర్వర్తించానని అన్నారు.

మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారి, మండల అధ్యక్షులు, రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధుల సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా విధులు నిర్వహించామని గుర్తు చేశారు. విధుల నిర్వహణలో సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ఉపాధి హామీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు.. మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో ఉంచేందుకు ఎంపీడీవో చేసిన కషి మరువలేనిదని



అన్నారు. అనంతరం ఎంపీడీవో సుమనవాణి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి, మండల పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, వైస్ ఎంపీపీ గ్రామ సహాయం ఉమారాణి ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు బోడపులు భారతి, షేక్ సుబాన్ బి మౌలానా, పంచాయతీ కార్యదర్శులు, ఆఫీస్ సబార్డినేట్స్, చంద్రశేఖర్, రమేష్, సుజాత, కంప్యూటర్ ఆపరేటర్ గుణశ్రీ పాల్గొన్నారు.



## 'ఆర్డీఎఫ్'లో తల్లిదండ్రులకు పాదపూజ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ హైస్కూల్‌లో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ , హాల్ టికెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులను పిల్లలు పాదాలను జలాలతో, పూలతో పూజ చేశారు. అనంతరం తల్లిదండ్రులు అక్షింతలతో ఆశీర్వదించి హాల్‌టికెట్లను పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోకాచారి మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరుప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉప ప్రధానోపాధ్యాయులు మహేందర్, కోఆర్డినేటర్స్ అనిల్, సంతోష్, రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సోమలక్ష్మికి ఘన సన్మానం**

**నవతెలంగాణ కాశిబుగ్గ**

పీసీసీ సోషల్ మీడియా వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సోమలక్ష్మీని శుక్రవారం శాంభవి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నగరంలోని మహిళా స్వశక్తి భవన్‌లో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోమలక్ష్మి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల వల్ల శారీరక మానసిక దఢత్వం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో శాంభవి మహిళా సంక్షేమ మండలి అధ్యక్షురాలు మాడిశెట్టి కవిత, ఉపాధ్యక్షురాలు రమాదేవి, ప్రధాన కార్యదర్శి అమరావతి, రాధిక, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయకులు అశోక్, కరుణాకర్, పద్మావతి, హేమలత, నిర్మల పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ- పర్వతగిరి**

మండలంలోని తురకల సోమవారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ గడ్డం బాబు తండ్రి గడ్డం వీరస్వామి అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ రేషన్ డీలర్ మండల అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాందాడపు భూషయ్య, జిల్లా కనకయ్య, మాజీ ఎంపిటిసి ఎస్.కె మహ్మద్ అలీ, మాజీ సర్పంచులు రేణుక నాగయ్య, బాల మల్లేశం, దేవేందర్ రావు, సోమారం గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోతు పంతులు నాయక్, ఎంపీటీసీ సరోజన, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మండల ఎస్సీ సెల్ నాయకులు చల్ల వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి పాషా అక్బర్ బాషా, నవీన్ కుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## శాంతికృష్ణ ఆచార్యకు గిన్నీస్ వరల్డ్ రికార్డు

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ వంగాల శాంతికృష్ణ కు హైదరాబాదులోని రవీంద్ర భారతి వేదికపై అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మహోత్సవాలలో బతుకమ్మ తల్లి మహాబంద నత్యం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ను సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతికష్ణ ఆచార్యను మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ), భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికష్ణలు ముఖ్య అతిధులుగా హాజరై ఘనంగా సన్మానించి అభినందించారు.



## జ్యోతిష్య వాస్తు బ్రహ్మ శ్రవణ్‌కుమార్‌కు సత్కారం

**నవతెలంగాణ-నెక్కొండ**

జిల్లా కన్స్యూమర్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వినియోగదారుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ ఎస్ఎస్ లైవ్ ఆస్ట్రో, ఆర్యన్ ఆస్ట్రాలజికల్ రీసర్చ్ సెంటర్ నుండి జ్యోతిష్య వాస్తు బ్రహ్మపేరిట సత్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం వరంగల్‌లో సత్కరించారు. అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించిన అనంతరం హనుమకొండ, వరంగల్ డీసీఐసీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ రతన్‌సింగ్ ఠాకూర్, గిరగాని సుదర్శన్‌గౌడ్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బండ కాళిదాస్, చేరాల సర్వేశం, నాగెల్లి సారంగం ,మైస వసంత తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమ ప్రతినిధిగా, వివిధ దశలలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా సామా జిక, ఆధ్యాత్మిక రంగాలలో శ్రమిస్తున్న శ్రవణ్‌కుమార్‌కు ఈ సత్కారం లభించడం అభినందనీయమన్నారు.శ్రవణ్‌కుమార్ జ్యోతిష్య వాస్తు రంగాలలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

## పైడిపల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జక్కుల లావణ్య ఆధ్వ ర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీ ఎస్ సీడీపీవో విశ్వజ మాట్లాడుతూ పోషకాహారం, చిరుధాన్యాలు, పరిసరాల పరిశుభ్రత, సమతుల ఆహారం గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తల్లులు, ఆయాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.





## ఆలయ నిర్మాణానికి విరాళాల అందజేత

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం పలువురు విరాళాలు అందజేశారు. సూరినేని బానమ్మ-సంపత్‌రావు కుమారుడు రఘుమోహన్-స్వప్న దంపతులు 50,116లు, రాజేశ్వరి ఫర్టిలైజర్ నిర్వాహకులు మేకల రజిత-రాజయ్య దంపతులు రూ.లు 20,116లు, నంగునూరి ఊమారాణి-చంద్రశేఖర్ దంపతులు 20,116లు, రావుల యాకలక్ష్మి రూ. 10,116 నగదు రూపంలో స్థానిక సర్పంచ్ అమడగాని రాజుయాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ,నిర్వాహకుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఆలయ నిర్మాణానికి కంకర సాయం**

మండలంలోని ఏనుగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్తాంజనేయ ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఓం సాయి స్టోన్ క్రషర్ నిర్వాహకుడు గోలీ బక్కారెడ్డి రూ.20వేల విలువగల 26 టన్నుల కంకరను ఏనుగల్‌కు చెందిన తొర్రి లక్ష్మణ్‌యాదవ్‌కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, స్థానికులు బక్కారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## 'బక్కి అశోక్ జన్మదిన వేడుకలు'

**నవతెలంగాణ-నెక్కొండ**

కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడు మొక్క నాటి కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై మండల అధ్యక్షులు బక్కి అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మాజీ ఉప సర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లాడుద్య తిరుమల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కష్ణ, హనుమాన్ టెంపుల్ చైర్మన్ బెజ్జంకి వెంకన్న, మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి ప్రభాకర్,రామారపు రాము,మెట్టు నరసింహ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-పర్వతగిరి**

పర్వతగిరి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గుగులోతు వెంకన్నను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో ఏబీతండా నాయకులు మర్యాదు పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని కలిసిన వారిలో ఏబీతండా నాయకులు గుగులోతు కిషన్‌నాయక్, మాలోతు రవినాయక్, శ్రీనునాయక్, గుగులోతు రమేష్‌నాయక్, గుగులోతు చాంప్లానాయక్ ఉన్నారు.

# గృహజ్యోతి దరఖాస్తుదారులకు తప్పని తిప్పలు

**కేంద్రాల చుట్టూ లబ్దిదారుల ప్రదక్షిణలు**

**పలు కేంద్రాల్లో కంప్యూటర్లలో సమస్యలు**

**తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నగర ప్రజలు**

**నతెలంగాణ-వరంగల్**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకానికి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యంతో జరిగిన తప్పులను సవరించుకోవడానికి నగరవాసులు నానా తంటాలు పడుతున్నారు. అయితే తప్పుల సవరణకు వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో హనుమకొండ జిల్లాలో కాజీపేట, హనుమకొండ మండలాల పరిధిలో కాజిపేట్ సర్కిల్ ఆఫీస్, సుబేదారి వాటర్ ట్యాంక్, నక్కలగుట్ట, నయీమ్ నగర్, పబ్లిక్ గార్డెన్‌లో వార్డు ఆఫీస్‌లో కౌంటర్లను ఏర్పాటు చేశారు. వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లో వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్, శివనగర్, కరీమాబాద్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

తప్పులను సవరించుకోవడానికి కౌంటర్ల వద్దకు ఎక్కువ మంది వద్దులు, మహిళలు, చిన్నపిల్లల తల్లులు వస్తు న్నారు. వారి కోసం ప్రత్యేకంగా వసతులు కల్పించడంలో అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దరఖాస్తుదారుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ పాసు బుక్కు, ప్రజాపాలన రిసిప్ట్‌తో పాటు కరెంట్ బిల్లు రిసిప్ట్, ఆధార్ కార్డుకు అప్డేట్ అయిన ఫోన్



నెంబర్ ఉంటే ఒక్కొక్క దరఖాస్తు సుమారుగా 10నిమిషాలలో పూర్తి కావాల్సింది. కానీ కొంతమందికి వీటిలో ఏదో ఒకటి తక్కువగా ఉండటం వల్ల సుమారుగా ఒక్కొక్క దరఖాస్తు పూర్తి కావడానికి 30నిమిషాలు సమయం పడుతుంది. ఇదిలా ఉంటే పలు సెంటర్లో కంప్యూటర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తి ఎక్కువసేపు లైన్‌లో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండాకాలం కావడంతో కౌంటర్ల వద్దకు వచ్చే దరఖాస్తుదారులకు అధికారులు నీడ, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి. కానీ ఎవరూ పట్టించుకోకపోవడంతో వారి సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఎండలోనే మగ్గిపోతున్నామని పలువు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాగునీటి వసతి కనీసం కల్పించక పోవడంతో వచ్చిన లబ్ధిదారులు తాగునీటి కోసం తల్లాడుతున్నారు. చిన్నపిల్లల తల్లుల కోసం వద్దుల కోసం కనీసం సరిపడా కుర్చీలు వేయించలేదు. సెంటర్లను ఏర్పాటు చేసిన అధికారులు లబ్ధిదారుల కోసం కనీస వసతులు కల్పించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టించుకోని లబ్ధిదారుల కోసం తగిన వసతులు ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

**మార్చి నెల జీరో బిల్లు రాక రెండ్రోజులుగా తిరుగుతున్నా : గుజ్జ మల్లయ్య(ఎస్ఆర్ఆర్ తోట)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్ప డ్డాక 200 యూనిట్ల లోపు విద్యుత్ విని యోగించుకునే వారికి జీరో బిల్లు కోసం గృహ జ్యోతి పథకం ప్రవేశపెట్టగా దరఖాస్తు చేసుకున్నాను. అయితే మార్చి నెలలో జీరో బిల్లు రాలేదు. సంబంధిత విద్యుత్ అధికారులను అడిగితే మళ్లీ దరఖాస్తు చేసు కోవాలని సూచించడంతో రెండ్రోజులుగా తిరుగుతున్నాను. ఆ కేంద్రంలో చేస్తారని కరీమాబాద్‌లో ఏర్పాటు చేసిన వారు అంటే కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన కేంద్రానికి వచ్చాను. ఇక్కడి వస్తే వీళ్లు అక్కడే చేసుకోవాలంటూ పట్టించుకోవడం లేదు. దీంతో ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురవుతున్నా. అధికారులు సమస్యను పరిష్కరించాలి.

**సెంటర్లలో మౌలిక వసతులు లేవు : శ్వేత (ఏకశిలా నగర్)**



సెంటర్లలో ఒక దరఖాస్తు ఫామ్ నమోదు కావడానికి సుమారుగా 30నిమిషాలు పడుతుంది. తన రెండేళ్ల బాబుతో ఇక్కడికి వచ్చాను. వద్దుల కోసం చిన్న పిల్లల కోసం కనీసం కుర్చీలు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తే బాగుండు. బాబును ఎత్తుకొని సుమారుగా రెండు గంటల పాటు లైన్లో నిలబడ్డ. ఇప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు చెయ్యలేదు.

**గోస పడుతున్న : ఆకుల కౌసల్య (పోచమ్మ మైదాన్)**

గతంలో దరఖాస్తు చేసినప్పటికీ గృహజ్యోతికి దరఖాస్తుచేసుకోవడం కోసం అన్నం తినకుండా వచ్చాను. ఒక వైపు ఎండకొడుతున్నది. కండ్లకు చీకటి వస్తున్నది. కానీ మూడు గంటలైనా ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు.

## ప్రజాపాలన చూసి పార్టీలోకి భారీగా చేరికలు : ఎమ్మెల్యే రేవూరి

**నవతెలంగాణ-ఆత్మకూర్**

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం అందిస్తున్న ప్రజా రంజక పాలనను చూసి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నారనిపరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని అక్కంపేట గుడెప్పహడ్‌కు చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ జిల్లా నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మల్కపేట గ్రామ అధ్యక్షుడు బుస్స శివ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. వారందరినీ ఎమ్మెల్యే రేవూరి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు అక్కంపేట మాజీ ఉప సర్పంచ్ బండారు మొగిలి, ప్యాక్స్ డైరెక్టర్ బుస్స రామచంద్రు, బిఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు బుస్స రఘుపతి, బుస్స శ్యాం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జగన్, రాజేందర్, బిజెపి , బిఆర్ఎస్ నుండి ఎనభై మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలను ప్రజాసంక్షేమ కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నాయకులు ఆకర్షితులై కాంగ్రెస్‌పై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారన్నారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు అలువాల రవి,



జనగం రాజు, కందికొండ రఘుపతి, జనగం ప్రభాకర్,ఓరగంటి కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగుతున్న బడా నేతలు



**నవతెలంగాణ-హన్మకొండ**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్‌కు సెట్టింగ్ ఎంపీలతో సహా బలమైన నేతలు అందరూ ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. గతంలో పలువురు సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్, బీజేపీల్లో చేరగా తాజాగా శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, అతని అనుచరులతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సంతోష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**నవతెలంగాణ-హనుమకొండ**



దళిత అధికారిని కులం పేరుతో దూషించి వేధింపులకు గురిచేస్తున్న సిపిఐ పార్టీకి అనుబంధ సంస్థగా ఉన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్‌యాదవ్‌ను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం అరెస్ట్ చేసి ఏఐఎస్ఎఫ్ నుండి సస్పెండ్ చేయాలని దళిత బహుజన విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడరంజిత్, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మధు మాదిగ, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మందనరేష్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, డిఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ రేణుకుంట్ల ఠాగూర్ మాట్లాడుతూ హసన్‌పర్తి భీమారంలోని ప్రభుత్వ బిసి వెల్ఫేర్ లో వార్డెన్‌గా పనిచేస్తున్న రేణుకుంట్ల ప్రియాంకను కులంపేరుతో అవమానించి రూ.20 వేలు డిమాండ్ చేశాడని, డబ్బులు ఇవ్వనందుకు తన పైన అవినీతి ఆరోపణలు చేస్తూ అధికా రులకు ఫిర్యాదు చేశాడని ఫిర్యాదుపై డిపార్ట్మెంట్ లో విచారణ జరిపిన అనంతరం ప్రియాంక ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తేలిందని తెలిపారు.

## సీపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**నవతెలంగాణ-హన్మకొండ**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కోరారు. హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయం వద్ద సీపీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు లేఖలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ పార్టీ నాయకుల శిలాఫలకాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవం నాటి శిలాఫలకాన్ని కాంగ్రెస్ శ్రేణులు ధ్వంసం చేశారని, అంతేకాకుండా ఇటీవల వడ్డేపల్లి ముదిరాజ్ వాడలో మరో శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలియజేశారు. బీఆర్ఎస్ శ్రేణులపై కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన, కఠినచర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సీపీని కలిసిన వారిలో మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, ఎల్లావుల లలితా యాదవ్, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, రంజిత్ రావు, విజయ లక్ష్మీ సురేందర్, రాజు లోహిత, నాయకులు కుమార్ యాదవ్, పరుశురాములు, శ్రీధర్, ప్రశాంత్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల దరిచేరని ప్రభుత్వ పథకాలు

**నవతెలంగాణ-శాయంపేట**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు కార్మికులకు రావలసిన మ్యారేజ్ స్కీము, డెలివరీ స్కీము, సహజ మరణం స్కీము, యాక్సిడెంట్ డెత్ స్కీమ్ కు సంబంధించిన బిల్లులు అందడం లేదని భవన నిర్మాణ తాపీ మేస్త్రీల కార్మికుల సంఘం మండల అధ్యక్షులు పల్లెబోయిన ఓదేలు అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం మండల కమిటీ సమావేశంలో ఓదెలు మాట్లాడుతూ లేబర్ కార్యాలయం చుట్టూ తిరిగిన తమ పనులు కావడం లేదని, బిల్లులు రిలీజ్ కావడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన లేబర్ కార్డు నమోదు కోసం మీసేవ కేంద్రాల వద్ద రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. లేబర్‌కార్డులో పేరు సవరణ చేయాలన్నా, మరోపేరు నమోదు చేయాలన్నా, ఆధార్‌నెంబర్లు లింక్ చేయాలన్న బోర్డు ద్వారా అనే సమాధానం ఇస్తూ దాటవేస్తున్నారని అన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులను చెల్లించాలని, లేనియెడల జిల్లా లేబర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు పల్లెబోయిన రామరాజు, పాణి, బిక్షపతి, సదయ్య, లింగయ్య పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణతో స్వయంఉపాధి

**నవతెలంగాణ-శాయంపేట**



కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న మహిళలు భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందాలని జేసెస్ సంస్థ ఏరియా సూపర్వైజర్ సుజిత్ అన్నారు. మండలంలోని గట్లకానీపర్తిలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం క్షేత్ర సదుపా యకర్త కుక్కల కల్పన ఆధ్వర్యంలో జనశిక్షణసంస్థ ప్రోత్సాహంతో గ్రామ మహిళలకు 90 రోజులపాటు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణపూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అక్కల రమేష్, మమత, సవీత, అనురాధ, మహాలక్ష్మి, రోజా, స్రవంతి, దివ్య, సంధ్య, సుకన్య, సంగీత పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా




**నవతెలంగాణ-సుబేదారి**

అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, అంగన్వాడి కేంద్రాలకు ఒక్కపూటతో పాటు మే నెల అంతా టీచర్స్, హెల్పర్స్ కు సెలవులు ఇవ్వాలని, పనిచేయని సెల్‌ఫోన్లు తిరిగి అప్పగిస్తున్నామని, 24రోజుల సమ్మె హామీలను వెంటనే అమలు చేయాలని, హెల్పర్స్‌కు పాత పద్ధతిలోనే పదోన్నతి సౌకర్యం కల్పించాలని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడి కార్యకర్తలు ధర్నా చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి అంగన్వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ మార్చి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికహారం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దీని కోసం అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారన్నారు. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌లోనూ దొంగలు ఉన్నారని ఆరోపించడం తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలనే అంశాలు సమావేశంలో చర్చించకుండా 48 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు సమావేశంలో చర్చించలేదన్నారు. వీటన్నింటిని పక్కనపెట్టి పేదప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్‌ను అవినీతిపరులుగా ఆరోపించడం అన్యాయమని నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణ వెనక్కి తీసుకోవాలన్నా రు. గత 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగులు మిగిలిన సమస్యలతో పాటు వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలలతోపాటు అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూటబడితో పాటు మేనెలంతా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా సమ్మె అనంతరం ఈ సమస్య పైన పరిశీలించి పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం మంత్రులు హామీ ఇచ్చారు. ఆ అంశాలను కొత్త ప్రభుత్వానికి సంబంధిత మంత్రి అధికారులకు అనేకసార్లు తెలియజేశారు. ప్రభుత్వ ఈ సమస్యను పరిష్కారం చేయలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ కుటుంబ సర్వేచేయాలని అధికారులు చెబుతున్నారు. ఆ పనికి ఆటంకంగా ఉన్న అంశాలు పరిశీలించాలని కోరుతున్నామన్నారు.

అంగన్వాడి టీచర్లకు సెల్‌ఫోన్లు ఇచ్చి చాలా సంవత్సరాలు అవుతుందని అవి పని చేయడం లేదన్నారు. 24 గంటలు ఆన్లైన్ పని చిన్న ఫోన్ లో చేయడం వల్ల కంటి సమస్యలు పెరిగి కండ్లు కనపడకుండా అవుతున్నాయన్నారు. ఆన్‌లైన్ పనికోసం 5జీడాటా టెక్నాలజీతో కొత్త ట్యాబ్ ఇవ్వాలని, ఆన్‌లైన్ పనికి వేతనం పెట్టే షరతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, రెండో పిఆర్సిలో 5శాతం ఐఆర్ సమ్మె కాలపు వేతనాలు, ప్రమాద బీమా, మే నెల సెలవులు, ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చూస్తామని మిగిలిన సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ నాయకులు ఎస్.శోభారాణి, పి.రమాదేవి, కే.జమున, కె.రమాదేవి, జి.తిరుమల, మనోహర, వసంత, బేబీరాణి, విజయలక్ష్మి, శోభ, రాజేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.క

# ప్రజాసేవలో సైనికుడిలా పనిచేస్తా : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**నవతెలంగాణ-హసన్‌పర్తి**



ప్రజా సేవలో సైనికుడిలా పనిచేసి నియోజకవర్గాన్నిఅభివృద్ధిపథంలో ముందు వరుసలో నిలబెతానని వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని విలీన గ్రామాలతో పాటు పంచాయతీ గ్రామాల్లో ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రా రంభించారు. ఆయాగ్రామాల్లో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పెంబర్తిలో రూ.20 లక్షలు, గంటూర్‌పల్లిలో రూ.4 లక్షలు, నాగారంలో రూ.10 లక్షలు, సీతంపేటలో రూ.5 లక్షలు, ఎల్లాపూర్‌లో రూ.13.50 లక్షలు, జయగిరిలో రూ.3లక్షలు,అనంతసాగర్‌లో రూ.12 లక్షలు, మడిపల్లిలో రూ.7.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అలాగే జయగిరిలో రూ.2 లక్షలతో బోర్ పనులతో పాటు మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ చేసి మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దోపిడిచేసి పర్సంటేజీల పేరుతో ప్రజాధనాన్ని దోపిడి చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణను ప్రకటించిందన్న నమ్మకంతోనే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఆరు గ్యారెంటీ స్కీముల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే కాలంలో మిగిలిన గ్యారెంటీ స్కీములను విజయవంతంగా నెరవేర్చి ప్రజల రుణం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్‌పై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని చూసే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టే రోజులు దగ్గరపడ్డాయని జోస్యం చెప్పారు. దోపిడి పాలనకు చరమగీతం పట్టి కాంగ్రెస్‌కు పట్టం కట్టిన ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ మహ్మద్ గౌస్‌పాషా, తహశీల్దారు చల్ల ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీఓ రవిబాబు, ఏపీఎం విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆమ్నా, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ఎంపీపీ కేతపాక సునితరాజు, ఎంపీటీసీలు కొయ్యడ దీపిక, గౌరు సుమతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, కిసాన్ సెల్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట్రాంనర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, తోకల లక్ష్మారెడ్డి, బండల అమితాజీవన్‌రెడ్డి, బొల్లవేణి రాణిరాజు, మేడిపల్లి మదన్‌గౌడ్, చిర్ర సుమలతవిజయ్‌కుమార్, జోరుక పూల,పెద్ది తిరుతమ్మమల్లారెడ్డి, విజేందర్‌రెడ్డి, పోలం అనిల్‌రెడ్డి, బండ చంటిరెడ్డి, తోకల భగవాన్‌రెడ్డి, సందరాజు సంతోష్, గొర్రె కిరణ్, పోలంఅనిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిదులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అడుగంటుతున్న భూగర్భ జలాలు - ఎండుతున్న పంటచేలు



**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

భూగర్భ జలాలు అడుగంటి వేసిన వరి పంట ఎండిపోతుండడంతో రైతన్న కన్నీరు మున్నీరవుతున్నాడు. మండలంలో 19 గ్రామ పంచాయతీలు, ఐదు అనుబంధ గ్రామాలుఉన్నాయి. సాగుకు యోగ్యమైన భూమి 22,740 ఎకరాలు ఉంది. అందులో 9500 ఎకరాలు పత్తి పంట, 9200 ఎకరాల్లో వరి పంట, మిగతా మొక్కజొన్న మామిడి తోటలు, కూరగాయ పంటలు సాగుచేస్తున్నారు. అందులో ఎస్సారెస్పీ ఆయకట్టు కింద 7 గ్రామాలు, 9 గ్రామాలు మెట్ట ప్రాంతంగా, బావులు బోర్ల కింద మొక్కజొన్న వరి పంట వేసుకుంటారు. వర్షాకాలంలో వేసిన పత్తి ఎకరాకు 14 క్వింటాలు వరకు రావాల్సి ఉండగా, ఎకరాకు కేవలం 5 నుండి 6క్వింటాళ్ల వరకు దిగుబడి మాత్రమే వచ్చింది. యాసంగిలోనైనా వరి పంట సమృద్ధిగా పండి వర్షాకాలం చేసిన అప్పులు తీరుతాయని ఆశతో ఉన్న రైతన్నపై నీటి పిడుగు పడి కన్నీరు మున్నీరవుతున్నాడు. ఈ వర్షాకాలం కేవలం ఒక్కరోజు మాత్రమే భారీ వర్షాలు కురిసి చెరువులు అన్నినిండినప్పటికీ జనవరి నాటికే చెరువుల్లో నీరుఅడుగంటి పోయింది. బావుల్లో సైతం నీరు సరిగా లేక తడిసిన మడేతడుస్తుంది. గతంలో దేవాదుల రిజర్వాయర్ నుండి మీరు వచ్చి చెరువులు నింపేది. ప్రస్తుతం నామమాత్రంగా మూడు, నాలుగు రోజులు నీరు విడిచి వదిలేశారు. దాంతో వేసిన పంట చేతికి వస్తుందో రాదో తెలియక అన్నదాత అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఒక ఎకరాకు రూ.35 వేలు పెట్టుబడి అవుతుండగా, సరిగా పంట పండితే సుమారు 28 క్వింటాళ్ల వరి ధాన్యం వస్తుంది. పెట్టుబడి ఫోను ఎకరాకు రూ.15వేలు మిగులుతాయి.

అవి అన్ని అనుకూలించి రైతు కుటుంబం మొత్తం 180 రోజుల శ్రమ, కరెంట్ మోటర్లు కాలిపోకుండా ఉంటే, లాభం వస్తుంది. లేదంటే రైతు చేసిన శ్రమ వేసిన పంట అన్ని వృథానే, గతంలో వాభక్ష పార్టీలు స్వామినాథన్ కమిటీ సిఫారసు మేరకు రైతన్న పండించిన వరి ధాన్యానికి నాణ్యమైన మద్దతు ధర కల్పించినప్పుడే రైతు కుటుంబం బాగుపడుతుందని చెప్పినప్పటికీ, పాలకులు ఓట్లు వేసుకొని తర్వాత మరచిపోతున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స

- ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స నిర్వహించమని ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం తెలిపారు. గురువారం హనుమకొండ నక్కల గుట్టలోని యశోద క్లినికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు చెందిన అంజిరెడ్డి పాయిజన్ తీసుకున్న తర్వాత కాంప్లెక్స్ ట్రాచల్ స్టెనోసిస్ సెకండరీ నిర్వహణ కోసం సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లోని డాక్టర్ విశ్వేశ్వరన్ దగ్గర సంప్రదించగా అంజిరెడ్డికి కఠినమైన బ్రోంకోస్కోపీతో పాటు బెలూన్ బ్రోంకోప్లాస్టీతో సంక్లిష్టమైన వాయుమార్గాన్ని పునర్వినియోగపరచడం జరిగిందన్నారు. యశోద హాస్పిటల్స్ వచ్చిన తరువాత ట్రాకియోస్టోమీ నుండి పూర్తిగా తొలగించబడి నేడు తన రోజువారీ కార్యకలాపాలన్నీ చేసుకోగలుగు తున్నారన్నారు. సోమాజిగూడలోని యశోద హాస్పిటల్‌లో ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ విభాగం అధునాతన విధానాలతో కూడిన అధునాతన ప్రక్రియలను చేస్తున్నామని డాక్టర్




వివరించారు. ది స్టేట్ ఆఫ్ ఆర్ట్ బ్రోంకోస్కోపీ, థొరోకోస్కోపీ ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, ఎయిర్‌వే స్టెంటింగ్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. అదనంగా యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్లు, ఊపిరితిత్తుల మార్పిడి సేవలకు నిర్వహణను అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నగరానికి హైకోర్టు న్యాయమూర్తుల రాక

**నవతెలంగాణ-హనుమకొండ**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి. వినోద్ కుమార్, జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు శనివారం హనుమకొండలోని జిల్లా కోర్టుల సము దాయంలో పలు ప్రారంభోత్సవాలను చేయనున్నారని హనుమకొండ, వరం గల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు తెలిపారు. జిల్లా కోర్టుల సముదాయంలో వరంగల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీబీ న్యాయస్థానంతోపాటు, హనుమకొండ జిల్లా అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయస్థానం, ఈ-సేవ కేంద్రం, డిజిటలైజేషన్ వింగ్‌ను ప్రారంభిస్తారన్నారు.

## మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ

**నవతెలంగాణ-సుబేదారి**

మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలం గాణా రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా నుండి అర్హులైన 100 మంది మైనార్టీ అభ్యర్థుల నుండి గ్రూప్-1 సర్వీసెస్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఈనెల 22 వరకు ఆహ్వానించడం జరుగుతుందని, 45 రోజులు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా ఉచితశిక్షణ అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, హనుమకొండ జిల్లాకలెక్టర్ కాంప్లెక్స్ 2వ ఫ్లోర్ ఎస్ 9, సుబేదారి, హనుమకొండలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 7330990322. సంప్రదించాలని కోరారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం : నాయిని

**నవతెలంగాణ-సుబేదారి**



డివిజన్‌లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ 49వ డివిజన్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ప్రగతినగర్ కాలనీ, నాగేంద్రనగర్‌లో పర్యటించి డివిజన్‌లోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్ కాలనీలో రూ.20లక్షలతో సీసీరోడ్డు, డ్రైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు. అక్కడ స్థానికులు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరగా త్వరలోనే ఇళ్లపట్టాలు ఇప్పిస్తామని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రారంభమైందని, ప్రజల అభ్యున్నతికి సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, నాయిని లక్ష్మారెడ్డి, రాజమల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, కట్ట రఘుపాల్‌రెడ్డి, వంగాల తిరుపతిరెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, నాగపురికారం, బోనాల సత్యం, సయ్యద్, వి.అరుణలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ డైరెక్టర్‌కు ఎమ్మెల్సీ పరామర్శ

**నవతెలంగాణ-శాయంపేట**



మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి శుక్రవారం సందర్శించి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గుర్రం రవీందర్, పోతు రమణారెడ్డి, బుర్ర విజయ్ గౌడ్, పాడిశెట్టి గణేష్, బెరుగు రాకేష్, సారయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 56వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నవతెలంగాణ-నయింనగర్**



గ్రేటర వరంగల్ పరిధిలోని 56వ డివిజన్ ఆర్టీసీ కాలనీలోని పార్కు, ఎస్వీఎస్‌కాలనీ, ద్వారక సాయికాలనీ, సాయికృష్ణ కాలనీ లలో వివిధ అభివృద్ధి పనులకు వ ర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీల్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు కొంక హరిబాబు, భూక్య శంకర్ నాయక్, జనుప సారంగపాణి, కందుకూరి పూర్ణ చందర్, దూలం సదానందం గౌడ్, కాసాగోని జనార్ధన్ గౌడ్, భూక్యా విజయ్ కుమార్, కాలనీల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం

**నవతెలంగాణ-దామెర**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ మొబైల్ మోడీ కేర్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని లాదెళ్లలో గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో 60ఏళ్ల పైబడిన వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ డాక్టర్లు జే కిషన్ రావు, డాక్టర్ టీ మధన్‌మోహన్ రావులు మాట్లాడుతూ 60 ఏళ్ల పైబడిన వారికి సంచార వైద్యసేవల ద్వారా వృద్ధులకు బీపీ షుగర్ రక్త పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులను అందిస్తున్నామన్నారు.

ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, సుమం త్, పోషాలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**నవతెలంగాణ-శాయంపేట**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు, గర్భిణీలకు, పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారం అందజేస్తుందని, పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతంగా ఉంటా రని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారం, గంగిరేణిగూడెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణపక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్లు సునీత, మంజుల, మధుర, రేవతి, సరిత, జయసుధ పాల్గొన్నారు.



## 'పది' విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని శివునిపల్లి గ్రామంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జబ్బార్ ఖురేషి సహకారంతో పరీక్ష సామగ్రిని శుక్రవారం అందజేశారు. విద్యార్థికి పదవ తరగతి భవిష్యత్తును నిర్ణయిస్తుందని,ప్రశాంతంగాచదివి పరీక్షలు వ్రాసి మంచి మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు ఎండీ రహ్మతుల్లా, పస్తం పృథ్వీ రాజ్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం అందించాలి : సూపర్‌వైజర్ మనోహర

నవతెలంగాణ-బచ్చన్నపేట



పిల్లలకు పోషక ఆహారం అందించాలని సూపర్‌వైజర్ మనోహర అన్నారు. శుక్రవారం మండలంలోని చినరంచల గ్రామంలోని అంగన్వాడీలో పోషక పక్వాడ (పోషణపక్షం)లో భాగంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలకు పిల్లలకు పోషకాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బాలలక్ష్మి, అలివేలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు చట్టాలపై అవగాహన ఉండాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వినియోగదారులకు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నప్పుడే సమాజంలో జరిగే మోసాలను ఎదుర్కొనే శక్తి వస్తుందని (రెవెన్యూ) అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందినప్పుడే మోసాలపై నియంత్రణ సాధించగలుగుతామన్నారు. వినియోగదారుల చైతన్యం కొరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 24, మార్చి 15వ తేదీలలో సమావేశాలు ఏర్పాటు చేసి వినియోగదారులకు సంక్రమించే హక్కులను తెలియజేస్తున్నా ప్రతిఫలాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయన్నారు. ఇది కేవలం నిర్లక్ష్య ధోరణి మాత్రమేనని అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని ధైర్యంగా మాట్లాడాలన్నారు. ఆధునిక సాంకేతిక



పరిజ్ఞానం వ్యాపార రంగాల్లో కూడా విస్తృతంగా దూసుకుపోతుందని, ఆన్లైన్ మోసాలు పెరిగిపోతున్న తరుణమని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన అంశంగా న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు కొరకు పక్షపాతం, పారదర్శకత, జవాబుదారితనం, గోప్యత, భద్రత వంటివి వినియోగదారుల ఫోరం ప్రభుత్వాలను, వ్యాపారవేత్తలను, వాడుకదారులను ఐక్యంగా పనిచేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీని అభివృద్ధి పరచి ఉపయోగించాలనే ఉద్దేశంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆహారం కల్తీ జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాధిక్ అలీ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఇబ్బంది కాకూడదని సామాన్యుడికి రక్షణ కవచంగా వినియోగదారుల ఫోరం పని చేయాలన్నారు.

దేశ సంస్కృతిని భావాజాలాన్ని పరిరక్షించుకుంటూ ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలన్నారు. అనంతరం వినియోగదారుల హక్కుల పై విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు ఏర్పాటు చేసిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారిణి రోజా రాణి, సివిల్ సప్లై జనరల్ మేనేజర్ ప్రసాద్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఓ మొగిలప్ప, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు నవీన్ శర్మ, ఎంజెపి గురుకులం ప్రిన్సిపాల్ అనిత, బచ్చన్నపేట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులం విద్యార్థినిలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్, కూరగాయల మార్కెట్ సేవలను... సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

# అందుబాటులోకి తీసుకురావాలి



నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలో జనరల్ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ సేవలు, మైనార్టీ కాలనీలో మోడల్ కూరగాయల మార్కెట్‌ను ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ కోరారు. శుక్రవారం సీపీఎం కార్యాలయంలో జనగామ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కళ్యాణం లింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జోగు ప్రకాష్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జిల్లా ఏరియా ఆసుపత్రిలో కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సిటీ స్కానింగ్ రిపేర్ పేరిట రోగులకు ఉపయోగపడకుండా పోతుందన్నారు. గత 5 సంవత్సరాలుగా రిపేర్ పేరిట డాక్టర్లు సిటీ స్కాన్ వినియోగించడం లేదన్నారు. దీంతో పేద రోగులు ప్రైవేట్ ఆస్పత్రులలో సిటి స్కాన్ తీయించుకోలేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సిటీ స్కాన్ రిపేర్ చేయించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. పేదల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. దీంతో జనగామ పట్టణంలో ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయన్నారు.

వీటిపై జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ లోపించిందన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన మళ్లీ సిటీ స్కానింగ్ కావాలని బయటికి వచ్చి సిటీ స్కానింగ్ కోసం వేల రూపాయలు వేచిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలో కూరగాయల మార్కెట్ ప్రారంభోత్సవం చేస్తున్నామని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజలను అధికారులు ఎమ్మెల్యే మభ్యపెడుతున్నారని, సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ కూరగాయల మార్కెట్ భవన సముదాయ నిర్మాణం పూర్తి కాలేదన్నారు. రోడ్డుపైన చిరు వ్యాపారులు కూరగాయల బండ్లు పెట్టుకుంటే పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని ఆసుపత్రిలో సిటీ స్కాన్, కూరగాయల మార్కెట్ భవన సముదాయాన్ని ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నవెంకట మల్లయ్యపల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి,దామెర అబ్రహం లింకన్, ఎండి గౌసియా, జయ, ఎండి నాజియా, శాంత, రజిత, కచ్చ గల వెంకటేష్, భూనాద్రి వెంకటేష్, కొమ్మ గళ్ళ మని, భవాని, ఉమా, రమాదేవి, మమత, సుధాకర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ-జనగామ



లిక్కర్ స్కామ్ కేసులో ఈడి ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసినందుకు నిరసనగా జనగామ బీఆర్ఎస్ శ్రేణులు నల్లజెండాలతో ఆందోళన చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని కవితను అదుపులోకి తీసుకోవడం ప్రజా స్వామికమని శుక్రవారం జనగామ ఆర్టీసీ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి ధర్నా, రాస్తారోకోకు దిగారు. నల్ల జెండాలు చేత పట్టుకొని పెద్ద ఎత్తున నినదించారు. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి సొంత పూజ కత్తిపై విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, మాజీచైర్‌పర్సన్ కౌన్సిలర్ ప్రేమలతా రెడ్డి, కౌన్సిలర్ అనిత, శ్రీనివాసులు మాట్లాడుతూ అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికిని ఈడీ అరెస్టు చేయడం దారుణమన్నారు. ముందస్తు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం అప్రజా స్వామికం అన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు గజ్జల నర్సిరెడ్డి, యాదగిరి, ప్రమీల, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్‌గడ్

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ అందరి కులాలలో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. దళిత జాతిలో పుట్టిన బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించడం దళిత జాతికి గర్వకారణం అన్నారు. ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతులు రాజకీయాలు అనేక కోణాల్లో పరిశీలించి అందరి విషయాలను అనుసరించి ఆలోచించి అందరికీ రాజ్యాంగం ద్వారా న్యాయం జరగాలని గొప్ప రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారానే చదువుకొని ఎంపీ, ఎమ్మెల్యేలు అయ్యానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనకయ్య, పిఏసిఎస్ చైర్మన్ కర్జాకర్ రావు, పార్టీ మండలాధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీసీల పోరా మండల అధ్యక్షుడు శివయ్య, తహసీల్దార్ ఆంజనేయులు, అంబేద్కర్ కమిటీలు ప్రజలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌వి చిల్లర వ్యాఖ్యలు : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల సామాజిక మాధ్యమాలలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను మానుకోవాలని, జనగామ ప్రాంత అభివృద్ధి కోసం జననేతగా పేరున్న జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకువచ్చిన అభివృద్ధి నిధుల విషయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరులు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంపై పూర్తి అవగాహనతో ఉన్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధికి సహకరించాలని వారు బీఆర్ఎస్ నాయకులకు హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింగరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, 6వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, జనగామ మండల ఇన్చార్జి లింగాల నర్సిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ గదెపాక రామచంద్రం, 17వ వార్డు కౌన్సిలర్, మహిళా కాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలు జక్కుల అనిత వేణు మాధవ్, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జఫర్‌ఘడ్ మండలంలో రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం మండలంలోని వేల్పుగొండ గ్రామానికి చెందిన నగేష్ గౌడ్ అనే యువకుడు శుక్రవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉండడంతో మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో రాకపోకలకు ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. వెంకటాపూర్ క్రాస్ రోడ్ నుండి వయా కూనూరు గ్రామం నుండి జాఫర్‌గడ్ మండల కేంద్రం వరకు, తిమ్మంపేట, తీరారం, సూరారం, వడ్డే గూడెం మీదుగా జాఫర్‌గడ్ మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని దాన్ని పునర్నిర్మాణం చేయాలని కోరారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యం కొరకు ఘనపూర్ నమిలికొండ ఎక్స్ రోడ్డు తిమ్మంపేట, తమ్మడపల్లి (ఐ) తండాలు, జాఫర్గడ్ టౌన్ నుండి తిరిగి వస్తూ సాగరం, తిడుగు, కొనచలం, కూనూరు, ఉప్పుగల్, పాముునూరు మీదుగా ఘన్పూర్ మండల కేంద్రానికి పాఠశాల సమయంలో ఒక బస్సు ఉదయం సాయంత్రం నడపాలని కోరారు. పీఎం విశ్వకర్మ పథకం పూర్తి వివరాలు అందించి ఎలక్షన్ల కోడ్ జారీ అయ్యేలోపే మొదటి విడత అందేలా ప్రయత్నం చేయాలని కోరారు. రైతులకు, వాహనదారులకు ప్రధాన సమస్యగా ఉన్న కోతులను, కుక్కలను సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించాలని కోరారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలి

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు తప్పనిసరిగా పొందాలని (రెవెన్యూ) అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో వినియోగదారుల ఫోరం సమావేశంలో విద్యార్థులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడారు. ఓటు హక్కు నమోదుపై ప్రతీ ఒక్కరికి అవగాహన పరచాలని, అత్యధిక ఓటు నమోదు శాతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా స్వీప్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఫ్లెక్సీని ప్రదర్శింపజేసి విద్యార్థులను చైతన్య వంతులను చేశారు. ఈ స్వీప్ కార్యక్రమంలో జెడ్పి సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు వినోద్ కుమార్, రోజా రాణి, ప్రసాద్, ఇస్మాయిల్, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులం ప్రిన్సిపాల్ అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి కావ్యను కలిసిన నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అభ్యుదయ సంఘం నాయకులు పోశాల క్రిష్ణ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## డ్రా పద్ధతిలో విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాదులోని రామంతపూర్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతిలో ప్రవేశం కోసం ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థిని డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. సెలక్షన్ కమిటీ చైర్మన్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో శుక్రవారం తన కార్యాలయంలో డ్రా చేసి తీశారు. నర్మెట్ట మండలం గండిరామారం గ్రామానికి చెందిన జినుక కుమారస్వామి కుమారుడు జింక నూతేజ్ చంద్రన్ ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానందరాణి, డీఈఓ రాము, విక్రమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గాలికుంటూ నివారణ టీకాలు...

జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లాలో గాలికుంటు నివారణ కొరకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక అధికారి మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 15 నుండి ఏప్రిల్14 వరకు నెల రోజులు జిల్లాలోని తెల్ల, నల్ల పశువులు, ఆవులు గేదల్లో గాలికుంటు నివారణ కొరకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నందున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పశుసంపదను కాపాడుకోవాలని కోరారు.

## ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి



బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా కృషిచేసిన గొప్ప నాయకుడు కన్షీరామ్ అని పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జీ చిలుమల కృష్ణ, అధ్యక్షులు పడమటింటి భాస్కర్ అన్నారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సోమరపు ఉపేందర్, కొడకండ్ల మండలాధ్యక్షులు ఎల్పుగొండ కుమార్, చేరిపెల్లి రమేష్, చీటూరి రమ,చిలుముల్ల అశోక్, చిలుముల్ల రమేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

- మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి
- కిసాన్ స్టేట్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్

నవతెలంగాణ-బచ్చన్నపేట



కాంగ్రెస్‌ని విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదని మండలాధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, కిసాన్ స్టేట్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో బచ్చన్నపేట మండలాధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి నువ్వా ఎమ్మెల్యేవా..? ప్లాట్లు, ధరణి భూముల, బ్రోకర్ వా..? నీ చేతగాని తనంతో షాదిముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో మీరూ అలసత్వం వహించింది నిజమా..? కాదా..? తపాస్ పల్లి రిజర్వయర్ నుండీ సిద్దిపేట కొండపాకకు కొబ్బరికాయ కొట్టి నీళ్ళు వదిలిన పెద్ద ఘనత మీ మాజీ ఎమ్మెల్యే ముతిరెడ్డిది, దానిని అసరా చేసుకొని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సిద్ధిపేట జిల్లా మండలాలకు నీళ్ళు తీసుకపోతున్నా... పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నాడన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకే ఒక్క జనగామ నియోజక వర్గంలో తొమ్మిది రిజర్వాయర్లు కట్టింది నిజం కాదా..? ప్రతీ మండలానికి కాలువలు తవ్వించి చెరువులకు కుంటలకు ఓపెన్ కలువల ద్వారా నీరు అందించాలని జలయజ్ఞం ప్రారంబించింది వాస్తవం కాదా..? దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వార గండి రమారం, బొమ్మకుర్, చిటకొడుర్, కొన్నెబొయినగుడెం, వెల్దండ, లాద్నూర్, తపసుపల్లి, రేయర్వయర్లు కట్టించిన గనత కాంగ్రెస్ పార్టీదన్నారు. నియోజక వర్గంలో ఎక్కడ అయినా ఒక్క కాలువ తవ్వి తట్టేడు మట్టి తీయలేని మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రైతుల దగ్గరికి చర్చకు వస్తారా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు నారం రెడ్డి, జంగిటి నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## ధరణి రికార్డులను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-డెస్క్



రఘునాథపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు రూం, రిజిస్ట్రేషన్ రూంలను పరిశీలించారు. అలాగే రికార్డుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో నమోదైన భూమి పెండింగ్ దరఖాస్తులపై పరిశీలన చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించి దరఖాస్తుల నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా ఈ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, పలు సూచనలు చేశారు. ప్రతి రోజు ఈ నమోదు ప్రక్రియపై రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ యుగంధర్, ఎంపిడిఓ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో 'పది' పరీక్షలకు...

# సర్వం సిద్ధం

- ప్రిన్సిపల్ శ్వేత, కొత్తగూడ ఎంఈఓ శ్రీదేవి

నవతెలంగాణ-గూడూరు



ఈనెల 18 నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఏజెన్సీ మండల విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఏజెన్సీ మండలాల్లో పదవ తరగతిలో ఉత్తీర్ణత పెంచేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలు, గురుకుల పాఠశాలలు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులను నిర్వహిస్తూ, స్టడీ అవర్ కొనసాగిస్తున్నారు. గూడూరు మండలంలో ఈవిద్యాసంవత్సరంలో 491 మంది వివిధ పాఠశాల విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. జెడ్పిహెచ్ఎస్ గూడూరు బాలికల పాఠశాల నుండి 30, జడ్పీహెచ్ఎస్ తీగలవేణి పాఠశాల 28, జెడ్పిహెచ్ఎస్ అయోధ్యపురం పాఠశాల19, జెడ్పిహెచ్ఎస్ బాలుర గూడూరు పాఠశాలలో 38, జడ్పీహెచ్ఎస్ పొనుగోడు పాఠశాలలో 46, జెడ్పిపిఎస్ మచ్చర్ల పాఠశాల 15, కస్తూర్బా గాంధీ పాఠశాల 23,గిరిజనబాలికల ఆశ్రమపాఠశాల గూడూరు 50, సీతానగరం ఆశ్రమ పాఠశాల 51, ఉట్ల మట్టేవాడా ఆశ్రమం పాఠశాల 11, ఆశ్రమ పాఠశాల బాలుర గూడూరు 8, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల దామరవంచ 74, మహాత్మ జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల 73,అరవిందహైస్కూల్ 25 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల కేంద్రంలో 200, జడ్పీపీఎస్ బాలికల పాఠశాల 160, ఆశ్రమ బాలికల పాఠశాలల్లో 131, మూడు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. కొత్తగూడ మండలంలో జడ్పిహెచ్ఎస్ ఎద్దులపల్లి 6, జడ్పిహెచ్ఎస్ ఓటాయి 8, గిరిజన ఆశ్రమ పాఠశాల సాదిరెడ్డిపల్లి 13, జడ్పీహెచ్ఎస్ పొగలపల్లి 43, ఆశ్రమ హెచ్ఎస్ బాలుర కొత్తగూడ 20,ట్రైబల్ వెల్ఫేర్ హెచ్ఎస్ కొత్తగూడ 107, ఆశ్రమ హెచ్ఎస్ బాలికల పాఠశాల కొత్తగూడ 22, కేజీబీవీ 31, జడ్పీహెచ్ఎస్ బత్తలపల్లి 4 మందితో మొత్తం 307 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. గంగారం మండలంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మడగుడంలో 23, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల గంగారం39, కేజీబీవీ37,మొత్తం99 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. కొత్తగూడ, గంగారం మండలాలకు సంబంధించిన మొత్తం46 మందికి కొత్తగూడెం మండల కేంద్రంలోని ఏహెచ్ఎస్ గురుకులం గాంధీనగర్, గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

### పరీక్ష కేంద్రాల వద్ద సర్వం సిద్ధం..

ప్రత్యేక కేంద్రాల వద్ద పలు సౌకర్యాలను సిద్ధం చేసినట్లు కొత్తగూడ, గంగారం మండలాల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, గూడూర్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు. గూడూరు మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు, కొత్తగూడెం మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు జరిగే క్రమంలో పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్, వైద్యశాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

## డిప్యూటీ తహసీల్దార్‌పై దాడి - పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-జనగామ



విధులు నిర్వహిస్తున్న జనగామ డిప్యూటీ తహసిల్దార్‌పై భౌతిక దాడి జరిగిన విషయంలో టీఎన్జీవోస్ జిల్లా కమిటీ శుక్రవారం జనగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని వరలకొండ గ్రామానికి చెందిన ఓ తల్లి తన బిడ్డకు 20 గుంటల భూమిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినందుకుగాను అదే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వచ్చి జనగామ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు సిహెచ్.జగన్ ఎందుకు రిజిస్ట్రేషన్ చేశారని చెయ్యి చేసుకున్నట్లు, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లానాయకులు తెలిపారు.ఈవిషయంపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనగామ ఎస్సై సృజన్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవో నాయకులు శ్రీనివాస్ కాజా పాషా మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వారిలో టీఎన్జీవోస్ నాయకులు రాజనర్సయ్య, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి పాటుపడాలి : డాక్టర్ కావ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతలు నెరవేర్చి, హక్కులను సాధించుకుంటూ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధికి మహిళలు పాటుపడాలని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కడియం కావ్య సూచించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో, పీఆర్‌టియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొని మహిళలు ముందుకు సాగాలన్నారు. ప్రధానంగా విద్య, ఆరోగ్యం తో ఉన్న మహిళ అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు. అన్ని రంగాల్లో మహిళలు 50శాతం ఉండాలన్నారు.మహిళలు ఎన్ని బాధ్యతలు నెరవేర్చిన శారీరకంగా, మానసికంగా పటిష్ఠంగా ఉన్నప్పుడే కుటుంబాన్ని, సమాజాన్ని చక్క దిద్దే శక్తి యుక్తులు మహిళల్లో ఉంటాయన్నారు. పది, ఇంటర్, డిగ్రీ స్థాయిలో చెడు అలవాట్లకు గురి కాకుండా, యువతను సన్మార్గంలో నడిపించి ఆత్మహత్యలకు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, పెద్ది వసంత, మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్, పెద్ది సరిత, నోడల్ అధికారి కొమరయ్య, స్థానిక ప్రధానోపాధ్యాయులు షారోని, ప్రవీణ్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ- తొర్రూర్ రూరల్**

గాలికుంటు వ్యాధి నివారణకు చేపట్టే స్పెషల్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రైతులు ఉపయోగించుకోవాలని తొర్రూర్ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ రైతులను కోరారు. శుక్రవారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ చేపట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు నెలల దూడల నుండి మొదలుకొని ఆ పై వయసున్న నల్ల, తెల్ల పశవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించడం జరుగుతుందని, ప్రత్యేకంగా వేసవిలో ఈ వ్యాధి గాలి ద్వారా పశువులకు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. నోటి నుండి వ్యాపించే ఈ వ్యాధి పశు సంపదను రైతన్నలు జాగ్రత్తగా కాపాడుకోవాలని, వైద్య సిబ్బంది మండలంలో టీకాలు వేయడం జరుగుతుందని, ఒకవేళ రైతులు క్యాంపు దగ్గరకు తీసుకురా లేకున్నా వారి ఇంటికి వెళ్లి టీకాలు పశువులకు వేస్తామని డాక్టర్ తేజ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మూల ఉపాకర్ రెడ్డి, ఇమ్మడి వెంకటరమణ నలమాస సంపత్, ఉపేందర్ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- హెచ్ఎం బి.వెంకటేశ్వర రావు



**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బీవీ రావు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, సుధాకరా చారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, శంకర్, చంద్రప్రకాష్, సంపత్, మహేందర్, శ్రీనివాసులు, నిమ్మల రవి, విజయలక్ష్మి, సతీష్‌పాల్గొన్నారు.



## విధులకు ఎగనామం... సొంత పనులకు హెడ్మాస్టర్..!

**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

విధులకు ఎగనామం పెట్టి సొంత పనులు చక్కదిద్దుకుంటున్నారు ఓ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. మండలంలోని చీకటాయపాలెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఎం.డి రెహమాన్ తన సొంత గ్రామంలో విధులు నిర్వహిస్తూ విధులకు ఎగనామం పెట్టి పాఠశాలలో విద్యాబోధన చేయాల్సిన సమయంలో తన సొంత పంట పొలంలో నీరు అందిస్తూ వ్యవసాయ పనులను చేసుకుంటున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో 113 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ఉపాధ్యాయులు సొంత గ్రామానికి చెందిన వారే ఉండడం గమనార్హం. వీరి ప్రవర్తన వల్ల గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులుప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు ఎండి రెహమాన్ తన సొంత గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ విధులు పక్కకు పెట్టి తన పొలంలో నీరు, పంట పొలాల పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన హెడ్మాస్టర్ ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఈ విధంగా చేస్తున్నాడని, ఇతని ప్రవర్తన గమనించిన ఉన్నతాధికారులు గతంలో డిప్యూటేషన్ పై చెర్లపాలెం పాఠశాలకు పంపించారు. మళ్లీ తిరిగి తన సొంత గ్రామంలో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ గ్రామస్తులు తండా రవి, పులిచేరు రాజు, పడకంటి శేఖర్, దుండి వీరన్న విలేకరులకు తెలిపారు. ఇప్పటికైనా విద్యాధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాత్రికి... రాత్రే... అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు..!

**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

పాఠశాల విద్యా కమిటీలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను రాత్రి పది గంటలకు జీవో జారీ చేస్తూ తెల్లారేసరికి అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులను సెలవులను రద్దు చేసుకొని కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థల్లో బ్యాంకులో ఖాతాలను ఏర్పాటు చేయాలని జీవో జారీ చేసింది. దీంతో ఆగమేఘాల మీద ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు కమిటీలను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పాఠశాలల్లో వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు తప్ప వారికి ఏం సంబంధం అని గ్రామాల్లోని మహిళా సంఘాలకు కట్టబెట్టడం అసమంజసమని వారికి ప్రభుత్వం మేలు చేయాలనుకుంటే మరో విధంగా సహాయ, సహకారాలు అందించవచ్చని, కానీ గ్రామ విద్యా కమిటీల్లో చోటు కల్పించడం పద్ధతి కాదని, మహిళా సంఘాల్లో పని చేసే వివో అధ్యక్షులు పిల్లలు ప్రైవేట్ స్కూళ్లలో చదువుకుంటూ వారిని అధ్యక్షులుగా ఎలా నియమిస్తారంటూ పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల నిర్వహణ, సౌకర్యాలకు పాఠశాలవిద్యార్థుల తల్లిదండ్రులకు అవకాశం ఇవ్వాల్సిన ప్రభుత్వం నూతనంగా ఇలా చేపట్టడం మహిళా సంఘాలకు కట్టపెట్టడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతన కమిటీలు వేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సీతారాంకు ఎంపీ టికెట్ పట్ల హర్షం

**ఇనుగుర్తి :** మహబూబాబాద్ నియోజకవర్గానికి ప్రొఫెసర్ సీతారాం నాయక్ బీజేపీ ఎంపీ టికెట్ ప్రకటించడం పట్ల ఇనుగుర్తి మండల బిజెపి అధ్యక్షులు పంజాల దేవరాజుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీతారాంనాయక్ గిరిజన యూనివర్సిటీ కోసం గతంలో కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారన్నారు. అభివృద్ధిపై ముం దు చూపు కలిగిన మేధావి, ప్రజా అవసరాలకు అనుగుణంగా ఆలోచనలు చేసి కార్యరూపం దాల్చేందుకు నిరంతరం కృషి చేస్తారన్నారు. దేశ వ్యాప్తంగా మోడీ హవా కొనసాగుతున్నందున యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు కమలం గుర్తుకు ఓటేసి సీతారాం నాయక్‌ను ఎంపీగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## గేట్ వాల్ రిపేర్ చేసేదెన్నడు..?

- కలుషితం అవుతున్న నల్లానీరు..

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలోని బొడ్రాయి వద్ద గేట్‌వాల్వ్ మర్మతులకు నోచుకోవడంతో నీరు వృథాగా పోతుంది. గేట్ వాల్ లీకేజీ అవ్వడంతో గేట్ వాల్‌కు రక్షణగా సిమెంటు రింగులు గాని చాంబర్‌గానీ ఏర్పాటు చేయలేదు. దీంతో నీరు గేట్‌వాల్ ప్రక్క నుండి మెయిన్ పైపు ద్వారా ఇంటింటికి వెళ్లే పైపులోకి నీరువెళ్లి కలుషితమవుతుంది. దీంతో గ్రామ ప్రజలు చర్మ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు గత గ్రామ స్థాయి పాలకులకు, పంచాయితీ కార్యదర్శికి చెప్పిన ఫలితం మాత్రం లేకుండా పోయింది. గ్రామ పంచాయతీకి వచ్చే లక్షల రూపాయల నిధులను దుబారాగా ఖర్చు చేస్తూ స్వాహా చేస్తున్నారు. కానీ ఏండ్లు గడుస్తున్న వేల రూపాయిల్లో ఖర్చుపెట్టి రిపేర్ చేయకపోవడం ఏంటని ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారి పాలనలోనైనా గేట్ వాల్ లీకేజీ రిపేర్ చేయించకపోవడం... అధికారుల నిర్లక్ష్య వైఖరి నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తించడం గల కారణాలు ఏంటో..? అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి వెంటనే చొరవచూపి గేట్ వాల్ లీకేజీ లేకుండా రిపేర్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## బడుగు, బలహీన వర్గాల ప్రదాత కాన్షీరాం

**నవతెలంగాణ-తొర్రూరు**

బడుగు,బలహీన వర్గాల రాజ్యాధికార ప్రధాత మాన్యవర్ కాన్షిరామని బీఎస్పీ పాలకుర్తి నియోజక వర్గ ఉపాధ్యక్షులు ప్రసాద్ అన్నారు. శుక్రవారం బీఎస్పీ వ్యవస్థాపకులు మన్యవర్ కాన్షిరాం జయంతి వేడుకలు తొర్రూరు మండలాధ్యక్షులు దోనుక రహీం ఆధ్వర్యంలో స్థానిక అతిథిగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ:గా నియోజక వర్గ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి దోనుక ఐలయ్య, మండల కార్యదర్శి మంగలపెల్లి శ్రీకాంత్,మండల సోషల్ మీడియా ఇంఛార్జి దొనుకా యాకూబ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు శాపంగా మారిన డంపింగ్ యార్డ్..?

- దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

**నవతెలంగాణ-మరిపెడ**

మున్సిపాలిటీ పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ప్రజలకు శాపంగా మారుతోంది. ఈ పరిస్థితి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో నెలకొంది. 2017 అక్టోబర్ 2న ఏర్పడిన మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో భాగంగా కున్య తండా పక్కన కప్పర్ల రోడ్డుపై ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ పట్టణ నడిబొడ్డున ఉండడంతో ఆవాస ప్రాంత ప్రజలకు రోగాల బారిన పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టణ కేంద్రంలో ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఏమైందని అంత భూమి ఉంచుకొని గిరిజనులు ఉంటున్న ప్రాంతాలపై ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కక్షకట్టి కూన్యతండను మురికి కంపుగా మార్చేసిందని, దీంతో ప్రజలకు శాపంగా మారిందని తండావాసులు వాపోతున్నారు. రెవెన్యూ రికార్డులు ప్రకారంగా ఉన్న ప్రభుత్వ భూమికబ్జాకోరల్లో ఉన్న భూమిని బయటకు తీయకుండా సామాన్య ప్రజలు నివసిస్తున్న ప్రాంతంపై ఆనాటి అధికారులు కన్ను పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి చేస్తున్న పలువురు దళితులు, గిరిజనుల భూములపై బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నెర్ర చేసిందని తండావాసులు ఆరోపిస్తున్నారు. జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయం విద్యార్థులకు డంపింగ్ యార్డ్‌లో మంటలు పెట్టడంతో పొగతో విద్యార్థుల శ్వాస కోస వ్యాధితో అవస్థలు పడుతూ రోగాల బారిన పడుతున్నారని పలువురు విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయటం సరైనది కాదని మొదటి నుంచి దానిపై విమర్శలు వస్తున్న పట్టించుకోకుండా రాజకీయ నాయకుల ఓత్తిడిలకు తలొగ్గిన మున్సిపాలిటీ అధికారులు బలవంతంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.



నివాస ప్రాంతాలకు డంపింగ్ యార్డ్ దగ్గర ఉండడంతో ఈగలు, దోమలతో పాటు దుర్వాసనతో హారిగోశపడుతున్నట్లు ఇందిరా నగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ కన్య తండా నుండీ తొలగించాలని 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన రెడ్యానాయక్‌ను గిరిజనలు కోరగా ఈ ఎన్నికల్లో నన్ను గెలిపించండి తొలగిస్తానని నమ్మబలికి మోసగించారని గెలిచిన తర్వాత డంపింగ్ యార్డ్ పనులను వేగవంతం చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ తొలగించాలని ఇటీవల కాలంలో కన్యతండా వాసులు గ్రీవెన్స్ సెల్ ఫిర్యాదు చేయడంతో చర్చనీయాశంగా మారింది.



**విద్యాసంస్థలకు ముప్పు : ఎస్ఎఫ్ఐ నేత వీరబాబు**

మరిపెడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ద్వారా పలు విద్యాసంస్థలకు ముప్పు పొంచి ఉందని విద్యార్థి సంఘం నేత వీరబాబు తెలిపారు. పొగతో విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే డంపింగ్ యార్డ్ తొలగించకపోతే విద్యాసంస్థల సహకారంతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



**డంపింగ్ యార్డ్ తొలగించాలి : బానోత్ వెంకన్న**

కన్యతండాలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ద్వారా తండా ప్రజలకు ఇబ్బంది కరంగా ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకుల ప్రోద్భలంతో డంపింగ్ యార్డ్‌ను అధికారులు ఏర్పాటు చేశారని దీనిని వెంటనే తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు.



**ఆందోళన చేస్తాం : సీపీఎం నేత దుండి వీరన్న**

మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక పేద ప్రజలకు శాపంగా ఉన్నాయని దానిని తొలగించకపోతే పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం నేత దుండి వీరన్న తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరా ఆలోచన చేసి డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని కోరారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

**నవతెలంగాణ-గూడూరు**

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి లక్ష్యమని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ, హనుమాన్ తండా గ్రామపంచాయతీల్లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్టేవాడలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పలు వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 90 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఎవరు ఏనాయకులకు భయపడాల్సిన అవసరం లేదు... మీరు ఓట్లేస్తే గెలిచి ఈ రోజు మి అభిమాన నాయకుడిగా మీ ముందున్న... మీ గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ఎప్పుడు నా వంతు కృషి ఉంటుందని తెల్పి చెప్పారు. మట్టేవాడ కొంగర్‌గిద్ద గ్రామ ప్రజలకు ఏలాంటి సమస్యలున్న నా దగ్గరకు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలిని సూచించారు. ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరు కూడా అపోహాలకు పోకుండా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా కష్టపడి ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం నా గెలుపు కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టి వెంకన్న, జిల్లా నాయకులు మాధవ్ పెద్ది రమేష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి మధు, మట్టెవాడ గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసం వీరస్వామి, శ్రీ హనుమంతన్న, నాయకులు రమేష్, నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ





**నవతెలంగాణం-కేసముద్రం రూరల్**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి మేధాసంపత్తితో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కల్వల పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం సమ్మి గౌడ్ 10/10 గ్రేడు సాధించిన విద్యార్థులకు 5,116 రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్ల రవి, ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, సంపత్ కొండేటి కళాధర్, వీరేందర్,రాజా, మాజీ ఉపసర్పంచ్ పెదగాని రవి, వార్డు సభ్యులు, కొంతం సూర్యనారాయణ, గంటా బాలకృష్ణారెడ్డి, గంట దామోదర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, దినేష్ గౌడ్, రాజు యాదవ్, చంద్రం గౌడ్, వల్లాల యాకన్న, ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య, ఎం. యాకాంబ్రం,రోజా రాణి,రత్నమాల,జ్యోతి, సదానందం, బాల షో రెడ్డి, నాగేందర్ పాల్గొన్నారు.

**తొర్రూరు :** స్థానిక కేజీబీవీ విద్యార్థులు 31 మందికి పరీక్ష అట్టలను పంపిణీ చేసినట్లు స్పెషల్ ఆఫీసర్ శైలజ తెలిపారు. స్థానిక వ్యాపారి వేమిశెట్టి లతా జగదీష్ వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శైలజ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ శుభకార్యాల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**డెస్క్ :** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జయ్యారం ప్రధానోపాధ్యాయురాలు ఉష్‌శ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభలో మాట్లాడారు. ప్రతి విద్యార్థికి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు పదవ తరగతితోనే ప్రారంభమవుతుందన్నారు. అనంతరం తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా (యూఎస్ఏ) సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సభ్యులు రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహకారం అందించడం తమ లక్ష్యం అని ఉన్నారు.విద్యార్థులు పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి పూర్వ విద్యార్థి మేకల కృష్ణయ్య, సీనియర్ ఉపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలతో ఖాతాదారుల మన్ననలు

- ఏపీజీవీబీ నోడల్ అధికారి శ్రీనివాస్



**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

మెరుగైన సేవలతో ఖాతాదారుల మన్ననలు పొందుతున్నామని ఏపీజీవీబీ నోడల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఏపీజీవీబీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా మండలంలోని వెల్లి కట్టే గ్రామానికి చెందిన కొరివి ఎల్లయ్య ఇటీవల చెట్టుపై నుంచి పడి మృతిచెందగా బ్యాంకు నుంచి మంజూరైన రూ. 20 లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ వాణిజ్య బ్యాంక్‌లకు దీటుగా ఏపీజీవీబీ బ్యాంక్ అన్ని రకాల సేవలను అందిస్తుందన్నారు. ఎస్‌హెచ్‌జి రుణాలు సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ లభిస్తుందని, డైరీ, కోళ్లు, ఫిషరీ ఫామ్, హార్వెస్టర్ మొదలగు రుణాలు సిబిల్ స్కోర్ ఆధారంగా ఇస్తామని ఆసక్తి గలవారు బ్యాంకులో సంప్రదించాలని కోరారు. వెయ్యి రూపాయలతో రూ.20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. ప్రతి ఖాతాదారుడు బీమా చేసుకొని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలన్నారు.

బ్యాంకులో అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన పథకాలు వినియోగించుకోవాలన్నారు. డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన ప్రభుత్వ, ప్రైవేట్ రుణాలను అందిస్తున్నామన్నారు. గృహ, బంగారం రుణాల్లో మెరుగైన వృద్ధి, మొండి బకాయిల వసూళ్లలో మంచి పనితీరును కనబరుస్తున్నాయన్నారు. కార్యకలాపాల విస్తరణ, ఖాతాల నిర్వహణ, నాణ్యత వంటి విషయాల్లో ఈ బ్యాంకులు మంచి ప్రగతిని చూపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎంసీ కౌన్సిలర్ ఎం.ప్రేమ్ కుమార్, బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్, సిబ్బంది జ్యోతి,శైలజ, లత శ్రీ, మేఘన, పార్వతీశం, అఖిల్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

- విద్యుత్ శాఖ పట్టణ ఏఈ వంశీ

**నవతెలంగాణ-తొర్రూరు**

తొర్రూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సరఫరా నిలిపివేస్తారని పట్టణ ఏఈ వంశీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తొర్రూర్ పట్టణంలో 11 కె.వి లైన్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ప్రతిభా నగర్, బీరప్ప నగర్, బస్టాండ్ ఏరియా, శ్రీకృష్ణ కాలనీ, గొల్ల బజార్, పార్క్ రోడ్, ఎస్సీ కాలనీలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజల సహకరించాలని ఆయన కోరారు.




## హక్కులపై అవగాహన అవసరం

- జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు సుధాకర్

**నవతెలంగాణ-తొర్రూరు**

వినియోగదారుల హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షులు వింజమూరి సుధాకర్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం, కళాశాల వినియోగదారుల క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ బొలగాని రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన డిసిఐసి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువులు నాణ్యత లేకపోయినా, సేవల్లో లోపమున్నా వినియోగదారుల సమాచార కేంద్రంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. చైతన్యవంతులైన కొందరు ఫిర్యాదు చేసి పరిహారం పొందుతున్నారని గుర్తు చేశారు. వ్యాపారులు నాసిరకం విత్తనాలను విక్రయించినా, చిట్ ఫండ్, బ్యాంకులు, బీమా సంస్థలు ఇబ్బందులకు గురిచేసిన డిసిఐసి కేంద్రాన్ని ఆశ్రయించవచ్చని తెలిపారు. ఏ వస్తువులు కొన్నా రసీదులు తప్పకుండా తీసుకోవాలని అప్పుడే పోరాడవచ్చని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాలతో ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలు మోసపోతే వినియోగదారుల చట్టాన్ని ఆశ్రయించాలని సూచించారు. కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి వస్తువుల అమ్మకాలు, ఉత్పత్తులు చేసేటప్పుడు వినియోగదారుని సంక్షేమాన్ని, భద్రతను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.రాధిక, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బానోతు రెడ్డి, కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమణ, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ డి సునీత, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.రోహిణి, కళాశాల ఆంగ్ల విభాగాధిపతి యేల్ది రమేష్, అధ్యాపకులు డాక్టర్ అంజుం ఆరా ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలి



**నవతెలంగాణ-గార్ల**

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో సమిష్టిగా పని చేసి ఎంపీ ఎన్నికలలో గెలుపునకు కృషి చేయాలని మానుకోట ఎంపి మాలోత్ కవితా, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్, మాజీ ఎమ్మె ల్యే బానోత్ హరిప్రియా అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో శుక్రవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావే శంలో వారు పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హమీలతో అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రూపాయల రుణాలు మాఫి చేస్తామని నేటి వరకు రుణ మాఫి అమలు చేయ లేదని విమర్శించారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైన రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కరోన కష్టకాలంలో కూడా మాజీ సియం కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు.కరోన మహ్మారీ ఉధృతంగా ఉన్నప్పుడు మారుమూల ప్రాంతాలకు అప్పటి ఎమ్మెల్యే హరిప్రియాతో కలిసి వెళ్ళి పేదల కుటుంబాలకు అండగా ఉన్నామని గత ఎంపిలు బలరాం నాయక్, సీతారాం నాయక్‌లు ఎన్నడు ప్రజలకు అందుబాటులో లేరని ప్రజలు గుర్తుంచుకోని రానున్న ఎన్నికలలో కవితను ఎంపిగా గెలిపిం చాలని కోరారు.గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి పట్ల బిఆర్ఎస్ శ్రేణులు నిరాశ చెందకుండా కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ పా ర్లమెంట్ ఎన్నికలలో పార్టీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీచైర్ పర్సన్ అంగోత్ బిందు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్,ఎంపిటీసీ శీలం శెట్టి రమేష్, కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, నా యకులు పి.లింగయ్య మురళి, గణేష్, ఎస్.నరసింహ, బి.లక్ష్మా రెడ్డి, వీరారెడ్డి, బి.శ్రీను, బి.బాలు, జి.వెంకటేష్, జి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా రత్న అవార్డు గ్రహీత స్వామికి సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన ఆత్మకూరి స్వామియాదవ్ ఇటీవల జాతీయ సాహిత్య సేవా రత్న అవార్డు అందుకున్నారు. శుక్రవారం స్వామి యాదవ్ ‌ను అఖిల భారత యాదవ మహా సభ జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు మేకల సంపత్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడారు. ఆత్మకూరి స్వామి యాదవ్ సేవలు గుర్తించి జాతీయ సాహిత్య సేవారత్న అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కొమురయ్య యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, చింతల కుమార్‌యాదవ్, కొడారి చిన్న మల్లయ్య యాదవ్, జగరి రాజయ్యయాదవ్, కొడారి బాపుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## 10కి 10 జీపీఏ సాధించాలి : ఏరియా జీఎం బళ్లారి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి, పరీక్షలలో 10/10 జీపీఏ సాధించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ అజ్మీర తుకారాం డీజీఎం (పర్సనల్) ఆధ్వర్యంలో నిర్వహించిన థాంక్స్ గివింగ్ కార్యక్రమంలో జీఎం పాల్గొని పరీక్షా ప్యాడ్లను, హాల్ టికెట్లను అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయాందోళనకు గురి కావద్దని అన్నారు. పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సూర్యకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకుడి వేధింపుల వల్లే ఆత్మహత్య...

- సాహితి మృతి కారకులను శిక్షించాలి
- మృతదేహంతో గ్రామస్తులు, బంధువుల ధర్నా

నవతెలంగాణ-వెంకటాపురం




హైదరాబాద్‌లోని దిల్సుక్‌నగర్‌లో ఓ ప్రయివేట్ ఉమెన్స్ కాలేజీలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం అలుబాకకు చెందిన యువతి సాహితీ(26) ఈనెల 13న (బుధవారం) ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. అంతకుముందు సాహితీ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం గురువారం సాయంత్రం వెంకటాపురం మండలానికి తీసుకువచ్చారు. మండల కేంద్రంలో మృతదేహంతో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆమె ఆత్మహత్యకు యువకుడి వేధింపులే కారణమని మృతురాలి బంధువులు, గ్రామస్తులు ఆరోపించారు. మృతి కారకుడిని శిక్షించి తమకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం సాహితీ మృతదేహంతో భద్రాచలం- వెంకటాపురం ప్రధాన రహదారిపై అలుబాక వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రెండు గంటలకు పైగా రోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్తంభించాయి. విషయం తెలుసుకున్న ఎస్సై ఆర్ అశోక్, తహసిల్దార్ వీర భద్ర ప్రసాద్ సంఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడారు. తన కూతురు ఎంబీఏ పూర్తి చేసి ఉద్యోగం కోసం హైదరాబాద్‌లోని దిల్సుక్‌నగర్‌లోని ఓ ప్రయివేట్ ఉమెన్స్ కాలేజీలో ఉంటుందని, ఇదే క్రమంలో వెంకటాపురం మండలం చెందిన మోహన్‌రావు కుమారుడు హరీష్ తన కూతుర్ని పలు మార్లు పెళ్లి పేరుతో వేధించినట్లు తెలిపారు. ఆ వేధింపులు భరించలేక సోమవారం ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి విషయం తనకు చెప్పినట్లు మృతురాలి తల్లి తెలిపింది. అదేరోజు 2000 మెసేజులు, 200 ఫోన్ కాల్స్ ఉన్నట్లు చెప్పిందని అన్నారు. ఆ విషయాన్ని హరీష్ తండ్రి మోహన్ రావుకు ఫోన్‌లో చెప్పామన్నారు. యువకుడి వేధింపులు భరించలేక తన కూతురు ఆత్మహత్య చేసుకుందని కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం తన కూతురు మతికి కారకులను కఠినంగా శిక్షించాలని తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎస్‌ఐ ఆర్ అశోక్ మాట్లాడారు. సాహితీ మృతి పట్ల పారదర్శకంగా విచారణ చేపట్టి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. కాగా సాహితి మృతితో ఆలుబాక గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-మంగపేట

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అభివద్ధి, తాగు నీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న పలు అభివద్ధి పనుల వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా గ్రామ పంచాయితీ అధికారులతో పాటు మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ట్రాన్స్కో అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని తెలిపారు. తాగు నీరు వధా కాకుండా లీకేజీలు ఉన్న చోట మరమ్మతులు చేయించడంతో పాటు శానిటేషన్‌పై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. అవసరం ఉన్న చోట హ్యాండ్ పంపులు, బోర్‌వెల్స్ ద్వారా నీటిని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు తమ సేవలను అందించడంలో అధికారులు తమ పనితీరును మెరుగుపర్చుకుని బాధ్యతగా వ్యవహరించకపోతే వేటు తప్పదని హెచ్చరించారు. కాగా సమావేశంలో కలెక్టర్ త్రిపాఠికి ప్రజల నుండి వినతులు వెల్లువెత్తాయి. మండలంలోని కమలాపురం బిల్ట్ పరిశ్రమ కార్మికులు గోడువెళ్లబోసుకున్నారు. యాజమాన్యం తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుందని తెలపగా కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని కలెక్టర్ హామీనిచ్చారు. ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురం గ్రామానికి చెందిన పూనెం నిర్మల పది సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం లో పోషన పక్షంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ సిఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ సూపరింటెండెంట్ (ఇంజినీర్) కె. మల్లేష్, ఈఈ మాణిక్యరావు, మండల ప్రత్యేక అధికారి తుల రవి, డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనిన, ఎంపీడీవో కష్ణ ప్రసాద్, తహసీల్దార్ వీరాస్వామి, ఎంపీఓ మమత గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే జీవితం అంకితం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-టేకుమట్ల

ప్రజా సేవకే తన జీవితం అంకితం అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ.కోటి50 లక్షలతో తాసిల్దార్ నూతన భవన నిర్మాణానికి, రూ.కోటి50 లక్షలతో మండల ప్రజా పరిషత్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. మండల అభివద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ పాటుపడాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అన్నిటినీ గ్రామాల్లో ఉండే అర్హుల అందరికీ అందిస్తామని అన్నారు. అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, పిఆర్ డిఈ, పిఆర్ ఏఈ రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**మొగుళ్ళపల్లి :** మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మండల పరిషత్ అభివద్ధి కార్యాలయంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సభకు కొంతమంది అధికారులు గైర్హాజర్ అవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు రాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని తహసీల్ధార్‌కు ఆదేశించారు. రంగాపురం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదంటూ వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సమస్య పరిష్కరిస్తామని చెప్పడమే తప్ప ఐదేండ్లుగా పట్టించుకోవట్లేదన్నారు. 3 నెలలు అయితే తమ పదవీకాలం ముగిస్తుందని వైస్ ఎంపీపీ ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వకర్మ పథకంకు సంబంధించి 18 రకాల వత్తులకు దరఖాస్తు చేసేందుకు లబ్ధిదారులు ఆఫీసుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. ముల్కలపల్లి ఎంపీటీసీ చదువు రాంచంద్రారెడ్డి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగాపురం గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు తక్షణమే విశ్వకర్మకు సంబంధించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి దరఖాస్తు ఫారాలను ఆన్లైన్ చేయాల్సిందిగా ఆదేశించారు. మండలంలోని వసతి గృహాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు. పెద్ద వాగు, చిన్న వాగు మధ్యన ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెలు వాగుల ఉధతితో వరద ప్రవాహానికి కోతకు గురవుతుందని, పెద్దవాగు బ్రిడ్జి సమీపం నుండి చెక్ డ్యామ్ వరకు సైడ్ వాల్‌తో పాటు షెట్టర్‌లు ఫిట్టింగ్ చేయడానికి నిధుల అంచనా సమర్పించాలన్నారు. ఎవరైనా అక్రమంగా వాగుల నుండి ఇసుక తరలిస్తే మైనింగ్ కేసులు నమోదు చేయాలని తహశీల్దార్ సునీతకు, స్థానిక ఎస్సై అశోక్‌కు సూచించారు. నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు కానున్నాయని అన్నారు. నియోజకవర్గంలో మొగుళ్లపల్లి మండలంలోనే ఎక్కువ నష్టం జరిగిందని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ సునిత, జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీడీవో జయశ్రీ, పిఎసిఎస్ చైర్మన్ సంపల్లి నర్సింగరావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్, వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు,వివిధ గ్రామాల ఎంపిటిసి లు సంబంధిత అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## టీకాలు వేయించాలి : డాక్టర్ శ్రీదేవి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పశువులకు గాలికుంటు నివారణకు టీకాళ్ళు వేయించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ శ్రీదేవి సూచించారు. శుక్రవారం భూపాలపల్లి మండలం పుల్లూరు రామయ్య పల్లి గ్రామంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాలికుంటు నివారణ టీకా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్‌సి టి విజయ్, వెటర్నరీ అసిస్టెంట్, గోపాలమిత్రలు ఎం రమేష్, చక్రపాణి, పశు వైద్య సిబ్బంది చీకటి శ్రీధర్ పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. శుక్రవారం సమీకత కలెక్టర్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాలలో మంచినీటి సమస్య వస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు బావులు, హ్యాండ్ పంప్స్, పైపులైను లీకేజీ మరమ్మతులకు, నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా రూ.3కోట్ల91 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. మంచినీటి సమస్యలపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించిన మల్హర్ మండల ఎంపీడీవోకు షోకాజ్ నోటిస్ జారీ చేయాలని జెడ్పీ సీఈఓకు సూచించారు. శుక్రవారం వరకు 82 గ్రామ పంచాయతీల నుండి పూర్తిస్థాయిలో నివేదికలు అందలేదని సంబంధిత కార్యదర్శులకు వెంటనే షోకజ్ నోటీస్ జారీ చేసి వివరణ అందజేయాలని ఆదేశించారు. నామమాత్రంగా మరమ్మత్తులు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ, సంక్షేమ వసతి గహాల్లో మంచినీటి సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని చెప్పారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునప్రారంభం నాటికి మంచి నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, సీపీఓ శామ్యూల్, డీపీఓ నారాయణ రావు, ఉద్యానవన అధికారి సంజీవరావు, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్హార్ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు ప్రూ నింగ్ చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కష్ణారెడ్డి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

తునికాకు ప్రూనింగ్ వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్యానం వాసు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 194 తునికాకు యూనిట్లకుగాను 97 యూనిట్లు మాత్రమే ఇప్పటివరకు టెండర్లు పూర్తయ్యాయని అన్నారు. మిగతా యూనిట్లకు ఇంతవరకు టెండర్లు కాలేదన్నారు. టెండర్‌లు అయినా ప్రాంతాల్లో తునికాకు ప్రూనింగ్ చేపట్టలేదన్నారు. ములుగు జిల్లాలో గిరిజనులు, ఇతర కూలీలు వేసవికాలం తునికాకు రెండవ పంటగా భావిస్తారని తెలిపారు. ఒక కుటుంబం 50వేల నుండి లక్ష రూపాయల మేరా ఆదాయాన్ని సమకూర్చుకుంటారన్నారు. అలాంటిది ఇంతవరకు ఎక్కడ కూడా ప్రూనింగ్ చేయకపోవడం వల్ల నాణ్యమైన తునికాకు రాదని పేర్కొన్నారు. వెంటనే కొమ్మ కొట్టడం ప్రారంభించాలని, టెండర్లు కానీ యూనిట్ లలో ప్రభుత్వమే ఆకు సేకరించాలని డిమాండ్ చేశారు. టెండర్ కానీ యూనిట్లకు అటవీశాఖ బాధ్యత వహించాలన్నారు. 50 ఆకుల తునికాకు కట్టకు నాలుగు రూపాయలు చెల్లించాలన్నారు. తునికాకు బోనస్ రూ.200 కోట్లు విడుదల అయిన నేటికీ గ్రామాలలో కూలీలకు బోనస్ ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ప్రభుత్వం స్పందించి కూలీలకు గత సంవత్సరాల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, కమిటీ సభ్యులు కొప్పుల రఘుపతి, తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, జాగటి చిన్న, కావిరి సుధాకర్, దుగ్గి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సౌకర్యం కల్పించాలని నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మంచినీటి సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు శుక్రవారం కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేసిన ఘటన జయశంకర్-భూపాలపల్లి మున్సిపాలిటీలోని 20 వార్డు శాంతినగర్ కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. కొన్ని రోజులుగా తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కాలనీలోని మహిళలు తెలిపారు. వేసవి కాలానికి ముందే త్రాగు నీటి కోసం ఇంత ఇబ్బంది ఉంటే...రానున్న రోజుల్లో మా పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులకొకసారి కూడా నీళ్లు రావడం లేదని పడుతున్నారు. వచ్చే నీళ్ళు కనీసం పావుగంట కూడా రావడం లేదన్నారు. దీంతో సరిపడా నీరు రాక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన చెందారు... ఓపెన్ కాస్ట్ గని పక్కకే ఉండడం మూలంగా బోర్లు, బావులు ఎండిపోయి భూ గర్భ జలాలు అడగంటుకు పోయాయన్నారు. ఈ క్రమంలో పట్టించుకోవాల్సిన అధికారులు కాలనీవైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. ఓ వైపు మునిసిపాలిటీలో నీటి ఎద్దడి లేకుండా చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించిన అమలు చేయడం లేదడానికి శాంతినగర్ కాలనీ నిదర్శనంగా కన్పిస్తుంది. ఇప్పటికైనా సంబదిత అధికారులు పట్టించుకోకపోతే రెండు మూడు రోజుల్లో మునిసిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీ మహిళలు స్వరూప, కష్ణవేణి, సుమలత, సువర్ణ, అరవింద, రమ, సుమలత, సమ్మక్క, మల్కేష్ , పోశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

- అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ అన్నారు. శుక్రవారం తాగునీటి సమస్యపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన ఆమె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వైశాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ప్రసవాల గదిని పరిశీలించారు. రిఫ్రిజిరేటర్ మిషన్ పనితీరు, టీకాలు, వ్యాక్సిన్లు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అత్యవసర మందులు నిల్వలు చేసుకోవాలని, ఫార్మసీ స్టోర్ మరియు ఫార్మసీ నిర్వహించే స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆరోగ్య మహిళా ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమలాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మౌనికను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ రికార్డ్స్ అటెండెన్స్ రికార్డ్స్ పరిశీలించారు. గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్నిత, డాక్టర్ పద్మ, డాక్టర్ సిరాజ్ మరియు ఫార్మసిస్ట్ సంధ్య, స్టాఫ్ నర్స్ త్రివేణి,ల్యాబ్ టెక్నీషియన్ లలితా రాణి పాల్గొన్నారు.

## అవగాహన పెంపొందించుకోవాలి :ఆర్డీఓ

నవతెలంగాణ - ములుగు

వినియోగదారులు వినియోగదారుల హక్కు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన కత్రిమ మేధస్సు అనే థీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో పాల్గొని మాట్లాడుతూ... ములుగు జిల్లాలోని వినియోగదారులు వస్తువులు క్రయవిక్రయాలు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తినా మోసానికి గురైనా జిల్లా వినియోగదారుల ఫోరం ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీలత, మార్కెటింగ్ శాఖ అధికారి సుచిత్ర, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, డీసీఐసీ అధ్యక్షుడు సిహెచ్ మల్లయ్య, డీసీఐసీ కోశాధికారి సంఘ రంజిత్, జిల్లాలోని రేషన్ డీలర్స్, గ్యాస్ డీలర్స్, పెట్రోల్ బంక్, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవీ బాధితుల పట్ల వివక్ష తగదు

- డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ -ములుగు

హెచ్‌ఐవీ బాధితుల పట్ల వివక్ష తగదని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ హైమవతి ఆదేశాల మేరకు, స్థానిక ములుగు జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జిల్లాలోని పీపీ యూనిట్లు అందులోని సిబ్బంది ఏఎన్ఎంలు, డాటా మేనేజర్‌లకు హెచ్ఐవి, హెచ్ఎంఎస్ పోర్టల్ లెఓ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ... ఈ కార్యక్రమం విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని ఆదేశించారు. ములుగు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, హెచ్ఐవి ,ఎయిడ్స్, లెప్రసీ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా ఆసుపత్రుల్లో ఐసీటీసీ సెంటర్స్ ద్వారా హెచ్ఐవి పరీక్షలు, వాటి వివరాలు గోప్యంగా ఉంచుతారని అన్నారు. మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డెమో తిరుపతయ్య దిశా నుండి సీపీఐ(ఎం) జ్యోతి, డీఎండీఓ రమేష్, వైఆర్ జి నుండి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈ రాజబాబుకు సీఐటీయూ సత్కారం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

రామగుండం ఏరియా గోదావరిఖని నుండి బదిలీపై భూపాలపల్లి ఏరియా స్టోర్‌కు వచ్చిన ఎస్ఈ(ఈఅండ్ఎం) రాజబాబును ఏరియా స్టోర్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం పుష్పగుచ్చం అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య కాంట్రాక్టు కార్మికులతో కలిసి రాజబాబును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు గట్టయ్య, రమేష్ ,అంకుస్, శ్రీనివాస్, శ్యామ్ బాబు, తిరుపతి, వెంకటేష్, అశోక్, సుదర్శన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్, గుడుంబా నిషేధం పట్ల అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-మహాదేవపూర్


మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో శుక్రవారం గుడుంబా, ప్లాస్టిక్ నిషేధంపై మహాదేవపూర్ మండలంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. సూరారం చౌరస్తాలో మానవహారం చేపట్టారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ఎస్సై కె ప్రసాద్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ పురుషోత్తం రెడ్డి, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి శ్రీనివాస్, కారోబార్ రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పట్టణ అభివృద్ధే లక్ష్యం : ఎంపీపీ



నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణ అభివద్ధే తమ లక్ష్యమని ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జాతీయ రహదారి నుండి అయ్యప్ప టెంపుల్ వరకు రూ.6లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. వీవర్స్ కాలనీలో రూ.2లక్షలతో సీసీ రోడ్డు పనులు, పట్టణంలోని బందావన కాలనీలో రూ.14లక్షలతో సైడ్ కాలువల డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే ములుగును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు జానమ్మ, గడ్డమీద భాస్కర్, తక్కలపల్లి రామారావు, చింతరాజు, గణేష్, శ్రీను, సంపత్, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఆర్ శంకరన్‌ను స్మరించుకోవాలి

- సీనియర్ సంపాదకులు 'సతీష్ చందర్'

నవతెలంగాణ-ఏటూరునాగారం

గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతి ఒక్కరూ సంక్షేమ పాఠశాలల రూపకర్త ఎస్ఆర్ శంకరన్‌ను స్మరించుకోవాలని సీనియర్ సంపాదకులు సతీష్ చందర్ అన్నారు. ఏటూర్‌నాగారం గిరిజన సంక్షేమ పాఠశాలలో సమ్మర్ స్ప్రీ క్యాంప్-2024లో యంగ్ జర్నలిస్ట్స్ క్యాంప్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. జ్ఞాన సముపార్జనలో తప్తిని, ఆనందం పొందాలన్నారు. దేశంలోనే కేరీర్‌గా ఎంచుకునే వత్తులలో మూడో స్థానంలో జర్నలిజం ఉందని అన్నారు. ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం డైరెక్టర్ కిషన్ చందర్ మాట్లాడుతూ... ఏపీ కాలేజీ ఆఫ్ జర్నలిజం దేశంలేనే టాప్ కళాశాలలో ఒకటన్నారు. సౌత్ ఇండియాలో టాప్ టెన్‌లో ఉందని, తెలుగు రాష్ట్రాలలో నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల (బాలురు, బాలికల) పాఠశాలల ప్రిన్సిపాల్‌లు రాజరామ్, వసుంధర, యంగ్ జర్నలిజం క్యాంప్ ఇన్‌చార్జి అమర్‌నాథ్, హను, ఇతర నాలెడ్జ్ పార్టనర్‌లుగా మౌనిక, శ్వేత, హరీష్, సుమన్, ప్రవళిక, పవిత్రతోపాటు, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, ఇతర టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల సరి కోసం అష్టకష్టాలు

**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లు గ్యాస్ సబ్సిడీ రాకపోవడంతో వాటిని సరి చేసుకునేందుకు లబ్ధిదారులు అష్ట కష్టాలు పడుతున్నారు. దరఖాస్తు ఫాముల సరి కోసం శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజలు బారులు తీరారు. ప్రభుత్వం ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు



చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఐదు గ్యారంటీలను అమలు చేయగా అందులో 200 యూనిట్ల విద్యుత్తు ఫ్రీ కావడంతో చాలామందికి విద్యుత్తు జీరో బిల్లు రాలేదు. మరి కొందరికి సబ్సిడీ గ్యాస్ చూపించకపోవడంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి శుక్రవారం బారులు తీరారు. దీంతో మండల ప్రజా పరిషత్ సిబ్బంది వచ్చిన వినియోగదారులను క్యూ లైన్లుగా ఉంచి ఒక్కొక్కరి దరఖాస్తు ఫారాలను ఆన్లైన్ చేసుకుంటూ సబ్మిట్ చేస్తున్నారు.

## అవగాహన కల్పించాలి : సీడీపీఓ జి మల్లీశ్వరి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

గర్భిణుల ఆరోగ్యమం అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ తాడ్వాయి సెక్టార్ సీడీపీఓ జి మల్లేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి4, బుస్సాపూర్, దుంపలగూడెం-3 అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. చల్వాయి కేంద్రంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీడీపీఓ మల్లేశ్వరి మాట్లాడుతూ.. గర్భిణిలు పోషకాహారం తీసుకోవాలని అన్నారు. బుస్సాపూర్ అంగన్ వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ టి అనంతలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దుంపల్లిగూడెం 2 అంగన్ వాడీ కేంద్రంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఎల్ కేస్ వర్కర్ నాగమణి, ఉపాధ్యాయులు శోభ, పద్మ అంగన్వాడీ టీచర్స్ మోక్షారాణి, అరుంధతి, అలివేలు, రుక్మిణి ఆయా కేంద్రాల ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం తీసుకోవాలి : ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీ

**నవతెలంగాణ-గణపురం**

పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి అన్నారు. పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రవినగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిరు ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు వాటి ప్రాముఖ్యత, రక్త హీనత రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ కళావతి చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 18 సంవత్సరాల లోపు బాలలకు అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ సాయిరాం, అంగన్వాడీ టీచర్ నవ్య తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల్లో పోషన్ పక్వాడ వారోత్సవాలు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద**

**నవతెలంగాణ -తాడ్వాయి**

మండలంలోని కాటాపూర్ గ్రామంలో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ శారద హాజరై మాట్లాడారు. అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆడ మగ వివక్షత లేకుండా ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండేలా వారిని చదివించాలని, రక్షించాలని సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలు 3 సంవత్సరాల నుంచి, 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. శిశువు పుట్టగానే ముర్రు పాలు పట్టిస్తే పోషకాలు అందుతాయన్నారు. అంగన్ వాడీకేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాలను వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు సమ్మక్క, సరిత, శ్రీకళ, నిర్మల, సుజాత, వెంకటలక్ష్మి, నాగమణి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**మహాదేవపూర్ :**

మహాదేవపూర్ ఐసీడీఎస్ పరిధి పెద్దంపేట, మెట్పల్లి, అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని అన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పోషకాహారంను సద్వినియోగం చేసుకోవాలని గర్భిణులు, బాలింతలకు సూచించారు. అంగన్వాడీ సూపర్వైజర్లు రమాదేవి, నాగరాణి, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, కే దీపిక, రజిత, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## చెడు మార్గాలకు దూరంగా ఉండాలి

**రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సంజీవరావు**

**నవతెలంగాణ-టేకుమట్ల**

యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని, తల్లితండ్రుల ఆశయ సాధన కోసం పాటుపడాలని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పుల్ల సంజీవరావు అన్నారు. శుక్రవారం మండలంలోని దుద్యాల గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ విద్యను ఆయు ధంగా చేసుకొని జీవితంలో గొప్ప గొప్ప విజయాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఫిజికల్ ఫిట్నెస్ వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యం బాగుంటుందన్నారు. సమాజంలో గొప్ప సేవ చేయడానికి నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారా వస్తాయన్నారు. ఈ సందర్భంగా సంజీవరావును గ్రామ యూత్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిక్కినేని అనిత సంపత్‌రావు, కారోబార్ బిల్లా కంటి సంపత్‌రావు, బీఎస్పీ మండల అధ్యక్షుడు సంఘీ రవి, శంకర్,, మధు,లెనిన్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# నాగాలు వద్దు... డ్యూటీయే ముద్దు

**జీఎం శ్రీనివాసరావు**

**నవతెలంగాణ -కోల్‌బెల్ట్**

నాగాలు వద్దు.... డ్యూటీయే ముద్దు అన్నట్లు వ్యవహరించాలని కొత్తగా కారుణ్య నియామకాలలో భాగంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను ఉద్దేశించి భూ పాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిఎం కార్యాలయంలో 13 మందికి కారుణ్య నియామక ఉద్యోగ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం పొందిన వారంతా ప్రమాద రహిత బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. గైర్హాజరు లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర



మంలో ఎస్ఓటు జీఎం బండి వెంకటయ్య, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, ఏరియా ఇంజనీర్ రామకష్ణ, డీజీఎం (సివిల్) వి రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ సిజె సురేఖ, డీవై పిఎంలు జి రాజు, శ్యాం ప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్ (ఏఐటీయూసీ), జోగ బుచ్చయ్య(ఐఎన్టియూసి), తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు పట్ల ఆర్య వైశ్య సంఘము,వాసవి క్లబ్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి, హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 16 కార్పొరేషన్‌లో అందులో ఒక్కటైన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకర మని అన్నారు. వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కుక్కడపు అశోక్, వెంకటేశ్వర్లు,ఓల్లాల నాగరాజు, సతీష్, మమత, పవన్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా డీఎస్‌పీ వార్షికోత్సవం

**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా జెండా ఆవిష్కరణ కాన్సీరాం 90వ జయంతి కార్యక్రమాన్ని మండల ప్రచార కమిటీ సభ్యులు కుర్రి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు 93శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారమే లక్ష్యంగా తమ పార్టీ పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రచార కమిటీ సభ్యులు కండే రవి , కోగిల జితేందర్, పొనగంటి సతీష్, చెన్నూరి నరసింహ, ఇంజపెల్లి సాగర్, చింతల జగదీష్, వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**నవతెలంగాణ- ములుగు**

వెంకటాపూర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ నర్సాపూర్ పాఠశాల యందు స్వయం పాలన దినోత్సవం, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం లక్ష్మారెడ్డి మాట్లాడారు. 10 వ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించి జీవితంలో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఠాకూర్ మంజుల ఎల్ల మధు



సూదన్, డాక్టర్ సముద్రాల శ్రీనివాసచార్యులు, విమల కవిత, బండారి జగదీష్, యాకయ్య పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో మాక్ పోలింగ్

**నవతెలంగాణ-మొగుళ్ళపల్లి**

మండలంలోని మోడల్ స్కూల్లో ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కలిగేలా మాక్ పోలింగ్ ఎన్నికల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు గోపగాని విక్రమ్, దేవేందర్ ఆధ్వర్యంలో పోటీ చేసే అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, అధికారులు, ఓటర్లు, ఓటు వినియోగం బ్యాలెట్ బాక్స్, ఓట్ల లెక్కింపు తదితర వాటిని ఏర్పాటు చేసి పోలింగ్ సరళి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హైమావతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అవగాహన కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు కష్ణ, మహేష్, రాకేష్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ చేయాలి : ఎమ్మార్పీఎస్

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ పిలుపుమేరకు శుక్రవారం భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో పారిశుద్ధ కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యోగుల వలె పారిశుద్ధ కార్మికులకి ప్రతి నెల ఒకటో తేదీన జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రామాలను శుభ్రం చేస్తూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ సకాలంలో జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు, ఏమినిది గంటల పని వీధనం అమలు చేయాలన్నారు. కనీస వేతనం %+ఉ% లో అమలు చేయాలని, డప్పు చెప్పు వత్తి దారులకి 5000/ పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల భాస్కర్ ,దొగ్గల రాజకుమార్ , పసుల పక్షయ్య , ఎడ్ల నరసయ్య , మారేపల్లి భూమయ్య , మోర వెంకటయ్య , సడల ఎల్లయ్య , తదితరులు పాల్గొన్నారు.

## పోలిస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీసందర్శన

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలోని పస్రా పోలిస్ స్టేషన్‌ను శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సందర్శించారు. మండలంలోని పోలిస్ స్టేషన్ పరిది అన్ని గ్రామాల వివరాలు ఎస్ఐ కమలాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బంది వివరాలు, కేసుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు సంబంధించి పలు సూచనలిచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ములుగు డీఎస్‌పి ఎన్ రవీందర్, పస్రా సీఐ వి శంకర్ పాల్గొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ ల కోసం ప్రచారం

## అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ప్రచారం

**నవతెలంగాణ-మహదేవపూర్**



మహదేవపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ ల కోసం కళాశాల అధ్యాపకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. జూనియర్ కళాశాల లో ఎంపీసీ బైపీసీ సీఈసీ, ఇంగ్లీష్/తెలుగు మీడియంలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రపల్కల ప్రసాద్ వక్షశాస్త్ర అధ్యాపకులు దుంద్రా రమేష్ రసాయన శాస్త్ర అధ్యాపకులు సిద్దం పిన్నయ్య పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ

**నవతెలంగాణ-టేకుమట్ల**

మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఓం నారాయణ( ఆంధ్రప్రభ రిపోర్టర్) శుక్రవారం పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, రహీం, సదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

## హసన్‌పర్తి మండల విద్యుత్ ఏఈగా రాంశెట్టి మౌనిక



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

హసన్‌పర్తి మండల విద్యుత్ ఏఈగా రాంశెట్టి మౌనిక నియమితులయ్యారు. గతంలో ఏఈగా పనిచేసిన మంగమ్మ స్థానంలో నాగారం ఏఈ తరుణ్ తాత్కాలిక బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం హసన్‌పర్తి ఏఈగా పూర్తి స్థాయి బాధ్యతలు రాంశెట్టి మౌనికకు అప్పగిస్తూ విద్యుత్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఏడీఈ గంగారెడ్డి చేతుల మీదుగా రాంశెట్టి మౌనికకు బాధ్యతలు అప్పగిస్తూ నియామక ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించిన విద్యుత్ ఉన్నతాధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యుత్ సిబ్బందితో ఆమె మాట్లాడుతూ హసన్‌పర్తి మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యుత్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయం లేకుండా వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తానని ఆమె తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల బియ్యంలో పురుగులు



**నవతెలంగాణ-శాయంపేట**

చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో అంగన్‌వాడీల ద్వారా కోడిగుడ్లను, బియ్యం, పప్పు, మొదలగు పౌష్టిక ఆహారం ప్రభుత్వం పంపిణీ చేస్తుండగా, సంబంధిత కోడిగుడ్ల కాంట్రాక్టర్ చిన్న పరిమాణంలో ఉన్న కోడిగుడ్లను పంపిణీ చేస్తున్నారని బి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ ఆరోపించారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం అయన సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్న గుడ్లలో మాయాజాలం సాగుతోందని తెలిపారు.

### బరువు చూశాకే కేంద్రాల్లోకి కోడిగుడ్ల అనుమతి : సునీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్

అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్లను 30 గుడ్లను కలిపి తూకం వేస్తే కిలో 300 గ్రాముల పైన ఉంటేనే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒకే కాంట్రాక్టర్ అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్లను సరఫరా చేస్తారని తెలిపారు. కేంద్రాలలోకి పిల్లలు తక్కువగా వస్తే బియ్యం నిల్వలు ఉంటే తిరిగి పంపిస్తామని, తుట్టెలు కట్టిన బియ్యాన్ని వండిపెట్టమని స్పష్టం చేశారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలి

### హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



**నవతెలంగాణ-హన్మకొండ**

వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే ఇతివృత్తం తీసుకుందన్నారు. పెరుగుతున్న ఆహార కల్తీని నిరోధించాల్సిన అవసరముందన్నారు. ఆహార కల్తీ నిరోధానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార కల్తీ, వినియోగదారుల సమస్యలపై దృష్టి సారించాలని వినియోగదారుల హక్కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. ప్రతి వస్తువు ఆన్లైన్లో లభిస్తున్నాయని, ఈ క్రమంలో ఆన్లైన్లో కూడా నాణ్యత లేని వస్తువులు, మోసాలు జరుగుతున్నాయన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించుకుంటే ప్రజలకు మెరుగైన సేవలను అందించవచ్చన్నారు. ప్రజల హక్కులకు భంగం కలగకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.వినియోగదారుల సంఘాల సహకారం తీసుకుంటామన్నారు. కన్స్యూమర్ ఫోరమ్స్‌వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల అభినందనలు తెలియజేశారు.వినియోగదారుల ఫిర్యాదుల కోసం సెల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖఅధికారి వసంతలక్ష్మి, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఏఎస్వో నరసింహారావు, డిటీలు రోజా రాణి, కృష్ణ, రమేష్, పరిశ్రమలశాఖ జిల్లా జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, జీడబ్ల్యుఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, వినియోగదారుల ఫోరం ప్రతినిధులు రతన్ సింగ్ ఠాకూర్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధులు తేరాల యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి : ఎంపీడీవో



**నవతెలంగాణ-శాయంపేట**

18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని గ్రా మాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవహారం ఏర్పాటు చేసి ఓటుహక్కు ఆవశ్యకత గురించి వివరించి తల్లిదండ్రులకు, పెద్దలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఓటర్‌సంకల్పపత్రాన్ని చదివివినిపించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంక టేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** 18 ఏళ్ళ నిండిన వారంతా తప్పక ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సభ్యుడు వాలంటరీ లకావత్ సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన వారంతా మంచి నాయకున్ని ఎంచుకొని ఓటర్లంతా ఓటు హక్కును వినియోగించి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు.

**ఎల్కతుర్తి :** మండలంలోని వల్లభాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఓటు హక్కు వినియోగంపై హెచ్ఎం బద్దం సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో, విద్యార్థుల చేత తల్లి దండ్రుల చేత మానవ హారం ఏర్పాటు చేసి, తల్లి తండ్రుల సంకల్పం పత్రం, ఓటరు సంకల్ప పత్రం చదివి అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రఘురాం, వాసంతి, రమేష్, వెంకట స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సుహాసిని, శ్రీదేవి అనిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**నడికుడ :** మండలంలోని చర్లపల్లిలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే గ్రామంలోని ప్రధాన కూడలిలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, కారోబార్ చంద్రమౌళిలు పాల్గొన్నారు.

**ఐనవోలు :** తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశానుసారం ప్రాథమిక పాఠశాల ఉడుతగూడెం నందు విద్యార్థులచే ఓటరు సంకల్ప పత్రం ప్రతిజ్ఞ ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు , గ్రామ కార్యదర్శి పి దీపిక చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కొండ్రెడ్డి ప్రణీత, ఆయా బి. రాధిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన ఎస్పైని కలిసిన నాయకులు

**శాయంపేట :** శాయంపేట ఎస్సైగా సి.హెచ్. ప్రమోద్ కుమార్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, ఎంపిటిసి గజ్జి ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, కాంగ్రెస్ యూత్ నాయకులు సాదు నాగరాజు, నాయకులు మారపల్లి రవీందర్, చిట్టిరెడ్డి జంగారెడ్డి, చిందం రవి, మాదిరెడ్డి ప్రపంచరెడ్డి, నిమ్మల రమేష్, వల్లదాసు రాము, రాజు, కట్టయ్య రాజేందర్, చిరంజీవి, జగన్, సతీష్ లు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

## ఆటో యూనియన్ అధ్యక్షులుగా శరత్

**శాయంపేట :** మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన జై హనుమాన్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోగిల శరత్, ఉపాధ్యక్షులుగా వేముల నరసింహస్వామి, ప్రధాన కార్యదర్శిగా మంధ కృష్ణంరాజు, కోశాధికారిగా కోగిల మాణిక్యం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మడికొండ చిన్ని, కోగిల దయాకర్, తడక నిరంజన్, నర్సయ్య, సుమన్, రాజు, సుకుమార్, తాజ్, సుధాకర్, సాంబయ్య పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నవతెలంగాణ-ఐనవోలు**

ప్రాథమిక పాఠశాల రాంనగర్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా బాషబోయిన మానస, తెలుగు టీచర్లు గా బి మనస్విని, ఎం శ్రీరామ్, ఇంగ్లీష్ టీచర్‌గా బి.సాక్షిత, ఎ.శివాని, గణిత టీచర్లుగా వై.రియాన్సిక, వై.సాత్విక్, ఈవిఎస్ టీచరుగా బి.రిషికుమార్, పిఈటిగా ఎం.శివాని తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలోజు బ్రహ్మాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.